

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 22 నవంబర్ 2024 | 15 పేజీలు


## మరమ్మతులు పూర్తయిన.. ప్రారంభం కాని..




# జిల్లా పరిషత్ బాలికల పాఠశాల




- మరమ్మతులు పూర్తి అయినా పాఠశాలలోకి బాలికలను చేర్చుట మరిచారు...?
- 275 బాలికలకు మూత్రశాలల వసతి లేక ఇక్కట్లు..!
- బాలుర మూత్ర శాలలే బాలికలకు దిక్కు...!
- సరిపడా సిబ్బంది ఉన్న గదులు లేక రెండు సెక్షన్లు ఒకే గదిలో బోధనా....!
- విద్యార్థినిల అవస్థలు
- పట్టింపు లేని అధికారులు

సూర్య, గంభీరావుపేట

2లో

## పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక

- డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వి. బి. కమలాసన్ రెడ్డి
- కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో పాసింగ్ ఔట్ పరేడ్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక అని డైరెక్టర్ జనరల్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వి. బి. కమలాసన్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వి. బి. కమలాసన్ రెడ్డి ఐ.పి.ఎస్ విచ్చేసినారు.వారితో పాటు ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ (మిగతా 2లో)




### మెడికల్ కళాశాలలో డైట్

## నిర్వాహకుని ఇష్టారాజ్యం

సూర్య, జగిత్యాల

- ఒక్కచోట వంట నాలుగు హాస్టళ్లకు సరఫరా
- వంటలు సరఫరా చేసే క్రమంలో ఆహారం కలుషితమైతే..?
- కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలోనే దర్జాగా సబ్సిడీ సిలిండర్ల వాడకం

8 లో



### అంగన్వాడి సేవలు

## అందరికీ అందేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య, రాయికల్**

అంగన్వాడి సేవలు అందరికీ అందేలా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. రాయికల్ మండలం లోని మహితపూర్ అంగన్ వాడి సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ (మిగతా 2లో)



### మరమ్మతుల పూర్తయిన.. ప్రారంభం కాని..

# జిల్లా పరిషత్ బాలికల పాఠశాల

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలను తాత్కాలిక మరమ్మతుల నేపంతో 2022 లొ జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల లోని రెండవ అంతస్తులోకి మార్చారు. ఇక్కడ సరిపడా తరగతి గదులు లేనందున రెండు సెక్షన్లు బోధనకు అవసరమైన ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ రెండు సెక్షన్లను ఒకే సెక్షన్ గా సర్దుబాటు ఒకే గదిలో 50-60 విద్యార్థినులనుసర్ది చేసుకుని విద్యా బోధన చేస్తుండడం వల్ల విద్యా ప్రమాణాలు అందించిన మేరలో సాధించలేక నామమాత్రంగా చదువులు కొనసాగడం జరుగుచున్నది. జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మరమ్మతులు పూర్తయి తరగతి గదులు అందుబాటులోకి వచ్చినప్పటికీ బాలికలకు సరిపోయే మూత్రశాలలు ఉన్నప్పటికీ 1సంవత్సరం 6 మాసాల నుండి విద్యార్థినిలు ప్రత్యేక మూత్రశాలలు వసతి లేని బాలుర పాఠశాలలో అవస్థలు పడుతున్న విషయాన్ని పలువురు విద్యార్థినిల తల్లిదండ్రులు అధికారులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజావాణి ద్వారా దృష్టిలోకి తీసుకు వచ్చినప్పటికీ అధికారులు పట్టించు కోవడంలేదని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈ అవస్థలు భరిం చలేని విద్యార్థినిలు మా పాఠశాలలో మేము ఉంటామని కోరుతున్నారు. 275 విద్యార్థినిలకు సెక్షన్ల వారీగా నాణ్యమైన ప్రామాణికమైన బోధనకు సరిపడా బోధన సిబ్బంది ఉన్న విద్యార్థినిలకు చాలీచాలని గదుల వల్ల బాలుర పాఠశాల మూత్రశాలనే బాలికలకు దిక్కవడం వల్ల విద్యార్థినిలు మానసికంగా కృంగి పోతుఅవస్థల పాలవుతు న్నారు. మరమ్మతుల కోసం తరలించిన జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను మరమ్మ తులు పూర్తయినప్పటికీ బాలికలను ఆ గదులలోకి మార్చకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం పట్టింపులేని వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది.

### చాలా కష్టంగా ఉంది



రెండో అంతస్తులో పాఠశాల నిర్వహించడంతో చాలా కష్టంగా ఉంది. దాదాపు 10-12 కిలోల పుస్తకాల బ్యాగు తీసుకుని పైకి వెళ్లడంతో నడుం నొప్పి వస్తుంది. మంచినీటికి భోజనానికి కిందికి -పైకి రావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా పాత భవనంలోకి పాఠశాలను మార్చితే బాగుంటుంది.

**- గోగు అశ్విత, 9వతరగతి**

### మూత్రశాలలు లేక ఇబ్బందిగా ఉంది



రెండో అంతస్తులో సరిపడా మూత్రశాలలు లేక చాలా ఇబ్బందిగా ఉంది. పైన విద్యాబోధన ఉండడం గదుల కొరత ప్రేయర్ చేయడానికి సరైన స్థలం లేకపోవడంతో అవస్థలు పడుతున్నాం.డైనింగ్ హాల్ కింద ఉండడంతో మంచినీరుకు గాని మధ్యాహ్న భోజనానికి గాని పైకి కిందికి రావడంతో కాళ్ళ నొప్పులు వస్తున్నాయి. మా పాత భవనంలోకి మమ్మల్ని మార్చండి.

**- కాల్వ వైష్ణవి, 10వ తరగతి**

### అధికారుల నిర్లక్ష్యమే -మా పిల్లలకు ఈ అవస్థలు..



అధికారుల నిర్లక్ష్యం కారణంగా మా పిల్లలు అవస్థల పాలవు తున్నారు. జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తరగతి గదుల కొరత మూత్రశాలల సమస్యల వల్ల మరమ్మతులు పూర్తయిన పాత బాలికల పాఠశాల భవనంలోకి మార్చాలని 3సార్లు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదు. గత రెండు సంవత్సరాలుగా పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పాత భవనంలోకి విద్యార్థినిలను మార్చాలి.

**- నల్ల రాజ్ కుమార్ విద్యార్థి తండి, గంభీరావుపేట**

# పోలీస్ ఉద్యోగం అంటేనే త్యాగానికి ప్రతీక

(మొదటి పేజీ తరువాయి)

కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమినికి విచ్చేసిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూల మొక్కలతో స్వాగతం పలికారు. ముఖ్య అతిథికి పరేడ్ కమాండర్ గౌరవ వందనం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. పరేడ్ లో పాల్గొన్న ట్రైనీ కాన్స్టేబుళ్లను ముఖ్యఅతిథి పర్యవేక్షించారు. సీటీసీ ప్రినిసిపాల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుళ్ళచే పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీ తో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేసారు. పరేడ్ అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్, శిక్షణ గురించి వివరించారు. శిక్షణ పొందిన వారిలో ఇంటర్ - 52 , గ్రాడ్యుయేట్-134 , పోస్ట్ గ్రాడ్యుయేట్- 22, ఎం బి ఏ-05 , బిటెక్ -32 , ఎం టెక్ - 02 , ఫార్మసీ -01 చదువుకున్న వారున్నారన్నారు. వీరికి శిక్షణ రెండు సెమిస్టర్లుగా అందించామని అందులో భాగంగా ఇండోర్ లో నూతన చట్టాలైనా భారత న్యాయ సంహిత, భారత నాగరిక సురక్ష సంహిత , భారతీయ సాక్ష్య అదినియం, స్పెషల్ లోకల్ చట్టాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, శాంతి భద్రతలు , భద్రత , పోలీస్ అడ్మినిస్ట్రేషన్ మరియు అవుట్ డోర్ లో భాగంగా డ్రిల్, ఫైరింగ్ , బేస్ క్యాంపు , అర్బ్ ట్రైనింగ్,యోగ , ఫిసికల్ ట్రైనింగ్ , కరాటేలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణ



సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఎంతో అన్ని విధాలుగా సహాయపడ్డారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో అద్భుత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథి చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేసారు.

విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్స్ వివరాలు:
బెస్ట్ ఇన్ ఫైరింగ్ - ఆర్. రాకేష్ ,
బెస్ట్ ఇన్ ఔట్ డోర్ - ఎన్. రాకేష్,
బెస్ట్ ఇన్ ఇండోర్ - మహమ్మద్ అహ్మద్ పాషా ,
బెస్ట్ ఆల్ రౌండర్ - ఏ సురేష్ ,
బెస్ట్ ఇన్ పరేడ్ కమాండర్ - ఎం. మహేష్

ఈ సందర్భంగా ముఖ్య అతిధి వి బి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ శిలలుగా ట్రైనింగ్ లో చేరిన 248 మంది ట్రైనీ కానిస్టేబల్స్ ని శిల్పాలుగా తీర్చిదిద్దిన సీటీసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. 09 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ ఎంతో కష్టపడి విజయవంతంగా పూర్తి చేసినందుకు వారందిరిని అభినందించారు. శిక్షణలో చాలా వరకు ఉన్నత చదువులు అభ్యసించినవారే ఉండడం సంతోషం కలిగించిందన్నారు. పోలీస్ శాఖలో చేరినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఉద్యోగంలో నిత్యం అనేక సవాళ్లు ఎదురవుతాయని , వాటిని ఎదుర్కొని పరిష్కరించేందుకు ఎల్లపుడు సిద్ధంగా ఉండాలన్నారు. నిత్యం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం గొప్ప అవకాశంగా భావించాలన్నారు. నిష్పక్షపాతంగా నిజాయితితో పనిచేసి పోలీస్ శాఖ గౌరవాన్నిపెంచాలన్నారు. ఫిసికల్ ఫిట్ నెస్ ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీటీసీ లో 2019 - 2020 లో మియావాకి పద్ధతిలో ఏర్పాటు చేసిన చిట్టడవిని సంరక్షిస్తున్నందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీటీసీ ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ , వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ తో పాటు కమీషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# అంగని వాడి సేవలు అందరికీ అందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)



పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు,వారు రోజు వస్తున్నారా అని వారి అటెండెన్స్ వివరాలను సంబంధిత అంగన్వాడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. రోజువారీగా పిల్లలకు అందించే ఆహార మెనూను,వయస్సుకు తగ్గట్టుగా పొడవు,బరువు ఉన్నారా అని తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారం,బాలామృతం ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు,బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే పౌష్టికహారం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహితపూర్ గ్రామంలో నర్సరీ ని సందర్శించారు. ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు,పూల మొక్కలు పెంచాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధు సుధన్,ఈ ఈ అబ్దుల్ రహమాన్, తహసిల్దార్ ఖయ్యూం,ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ,ఏ. ఈ. ప్రసాద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వీణవంకలో వలస పక్షుల విహారయాత్ర

**సూర్య, వీణవంక**

నగర, పట్టణాల్లో నివాస ముంటున్న పిల్లలు, పెద్దలు వలస పక్షులు గురించి చదువుకోవడం తప్పించి అవి ఎలా ఉంటాయో... బహుశా చూసి ఉండరు. కానీ పల్లెవాసులను ప్రతి ఏటా పలుకరిస్తుంటాయి ఈ వలస పక్షులు. దేశం నలుమూలల నుంచి పచ్చ పచ్చని పల్లెలపై రెక్కల కట్టుక వాలుతాయి. ఇప్పుడి వలస పక్షుల గోడు ఏమిటీ అనుకుంటున్నారా....? అక్కడికే వస్తున్నా.... మధ్యాహ్నం వేళలో సేద తీరడానికి కొన్ని వందలాది పక్షులు వీణవంక మండల కేంద్రంలోని చెక్ డాం వద్ద నీళ్లలో దర్శనమిచ్చాయి. ఈ పక్షుల రాకతో అటుగా వెళుతున్న వాహనదారులు, ప్రజలు ఒక్కసారిగా పులకించి వాటిని చూడడానికి ఎగబడ్డారు.

## కోతుల బెడద సమస్యను పరిష్కరించండి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడదను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో కోతుల బెడద అధికంగా ఉందని, ప్రజలు బయటికి రావాలంటేనే భయపడుతున్నారని అన్నారు. ప్రతి నిత్యం కోతులు ఎవరినో ఒకరిని గాయపరుస్తున్నాయని, వందల సంఖ్యలో కోతులు రోడ్లపై, గోడలపై, ఇళ్లపై యధేచ్ఛగా సంచారం చేస్తూ ఉండడంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులు, రెవెన్యూ, పోస్ట్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఇతర కార్యాలయాలకు వచ్చే సందర్శకులు, ఇందిరా మార్గంలోని వ్యాపారులు కోతుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సుదీర్ఘకాలంగా ఈ సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నారని, మున్సిపాలిటీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి కోతుల బెడదను నివారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 26 వ వార్డు నాయకులు కేసిరెడ్డి నరసింహా రెడ్డి, తిప్పబత్తిని విజయ్, పళ్ళ కిషోర్ లు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 22 నవంబర్ 2024



# ముగిసిన సిపిఎం జిల్లా మహాసభలు

### - ప్రజా సమస్యలపై 24 తీర్మానాలు - 14 మందితో జిల్లా కార్యవర్గం ఎన్నిక

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా మహాసభలు జయప్రదంగా ముగిశాయి. రెండు రోజులపాటు జిల్లా కేంద్రంలోని బివై నగర్ షాదీ ఖానా లో జరిగిన సిపిఎం జిల్లా మహాసభల్లో ప్రజా సమస్యలపై 24 తీర్మానాలు చేసినట్లు జిల్లా కార్యదర్శి మూషం రమేష్ తెలిపారు. జిల్లా మహాసభల ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా సమస్యలపై దశలవారీగా పోరాటాలు చేస్తామన్నారు. డబల్ బెడ్ రూమ్ డ్రాలో రాణి 850 మందికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు అందించాలని, పవర్లూమ్ కార్మికులకు వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయాలని, 2023 యార్న్ సబ్సిడీ అందించి వెంటనే ఉపాధి కల్పనపై చర్యలు తీసుకోవాలని, విలీన గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పథకం వర్తింపజేయాలని, ముప్పు గ్రామాల ప్రజల కు ఉపాధి కల్పించాలని, గ్రామపంచాయతీ పెండింగ్ వేతనాలు చెల్లించాలని తదితర 24 తీర్మానాలు చేసినట్లు అయిన వెల్లడించారు.




**- పాత ప్రకటనలకే పరిమితమైన ముఖ్యమంత్రి**

నేత కార్మికులకు ఉపాధికి సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి పాత ప్రకటనలకే పరిమితమయ్యారని సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ విమర్శించారు. బుధవారం వేములవాడ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి సిరిసిల్లలోని నేత కార్మికుల సమస్యలపై స్పందిస్తారని ఆశించామని కానీ ఆయన ప్రకటనలకే పరిమితమయ్యారన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ప్రకటనలు కాకుండా నేత కార్మికుల ఉపాధిపై ఆచర ణాత్మక చర్యలు చేపట్టాలని కోరారు.

**-14 మందితో సిపిఎం జిల్లా కమిటీ ఎన్నిక**

సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా 14 మందితో కూడిన నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శిగా మరో సారి ముషం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎగమంటి ఎలా రెడ్డి, కోడం రమణ, జవ్వాజి విమల, మల్లారం అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులుగా గన్నారం నరసయ్య, ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, ముక్తికాంత అశోక్,మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, అన్నదాస్ గణేష్, ఎలిగేటి రాజశేఖర్, రమేష్ చంద్ర తదితరులు ఎన్నికైనట్లు ముషం రమేష్ తెలిపారు.

## నాడు డబల్ బెడ్ రూమ్ ఇస్తామని మాటిచ్చారు.. నేడు మరిచారు...!

**- భూమి కోల్పోయిన మాకు డబల్ బెడ్ రూమ్ ఇయ్యండి సారు..!**
**- కేజీబీవీ పాఠశాలకోసం భూమిని ఇచ్చిన బాధితుల ఆవేదన**

**సూర్య గంభీరావుపేట**

కేజీబీవీ పాఠశాల కోసం భూమి ఇచ్చిన మాకు నాడు డబల్ బెడ్ రూమ్ ఇస్తామని మాట ఇచ్చి ఇప్పుడు మమ్మల్ని మరచిపోయారని, వెంటనే మాకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని బాధితులు కోరుతున్నారు. గంభీరావుపేట మండలం బరిగెలగూడెం కాలనీకు చెందిన శనిగరపు లక్ష్మీ, గొడుగుపెల్లి బాలవ్వ తమకు ఇవ్వాలని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 2010 లో కస్తూర్బా బాలికల పాఠశాల కోసం దళితులకు చెందిన భూమిని తీసుకుని, నష్టపరిహారం ఇస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం లలో భూమి కోల్పోయిన వారికి ఇండ్లు ఇస్తామని మాటిచ్చారు. అందరికీ డబుల్ బెడ్ రూం వచ్చినట్టుగా



సెకండ్ లిస్టులో పేరు కూడా వచ్చింది. కానీ తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూంను ఇప్పటివరకు ఇవ్వలేదంటూ దళిత కుటుంబానికి చెందిన వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయం పై పలుమార్లు తహసీల్దార్‌ను అడిగితే డబుల్ బెడ్ రూమ్ వచ్చిన మాట వాస్తవమేనని కానీ పేరు ఒకేలా ఉండడంవల్ల వేరే వాళ్లకు ఇవ్వడం జరిగిందని వారిని కాళీ చేయించి మీకు ఇస్తామని సమాధానం చెప్పారని, కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. అవసరం అయిన వాళ్లకు కాకుండా అవసరం లేని వాళ్ళకు ఇచ్చారని, డబుల్ బెడ్ కేటాయించిన ఇప్పటికీ చాలా రూంలు కాలిగా ఉన్నాయన్నారు. పలుమార్లు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ ను కూడా కలిస్తే మా డబుల్ బెడ్రూమ్ మాకు వచ్చేలా చేస్తామని చెప్పినప్పటికీ ఇంతవరకు ఏటువంటి ప్రయోజనం కలగలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని కస్తూరిబా పాఠశాలలో స్థలం కోల్పోయిన మాకు డబుల్ బెడ్ రూమ్ మంజూరి చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పీజీ కోర్సులలో స్పాట్ అడ్మిషన్స్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంకాం, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ పీజీ కోర్సులలో సీట్లు ఉన్నాయని డిగ్రీ పూర్తి చేసిన ఆసక్తిగల అభ్యర్థులు కళాశాలకి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 25 లోపు సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి తెలిపారు.

## దేశాయిపల్లిలో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో దూడల ప్రదర్శ న కార్యక్రమంలో లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించే ఆడ దూడల గురించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిబిరంలో దాదాపు 60 మంది రైతుల యొక్క 80 పశువులురాగా వాటిలో 28 గర్భకోశ వ్యాధి చికిత్స, 18 చూడి పరీక్షలు, 25 నుండి 30 దూడలకు నట్టల నివారణ మందు తాగించడం జరిగిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అంజి రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో గోపాల మిత్రలు గోపాల్ మిత్ర సూపర్వైజర్ రాములు, సంతోష్, సాగర్, సతీష్, పశు వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## నిరుపేద యువతి వివాహానికి పుస్తెమట్టేలు వితరణ

**సూర్య ముస్తాబాద్**



చికొడ్ గ్రామానికి చెందిన నిరుపేద యువతి వివాహానికి బాధ నరేష్ ఆధ్వర్యములో గూడెం గ్రామానికి చెందిన చిటీనేని మాధవి వేంకటేశ్వర్ రావుల సహకారముతో పూస్తె మట్టెలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో గున్నల రమేష్ గౌడ్, ఉరడి రాజు, కొప్పు లక్ష్మణ్, పడిగే ఆంజనేయులు, భానుక నాగరాజు యాదవ్, పిట్ల ఎల్లం, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోనోకార్పస్ చెట్లు తొలగించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి**

**సూర్య వేములవాడ**



కోనోకార్పస్ చెట్లు తొలగించాలని గురువారం సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు అన్నారు. వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి గురువారం వినతి పత్రం అందజేశారు. ప్రపంచ వ్యాప్తంగా నిషేదించినప్పటికి గత బీఆరెస్ ప్రభుత్వంలో తెలంగాణ వ్యాప్తంగా హరితహారంలో భాగంగా ఈ విశవృక్షాలను పెట్టారని వీటి వలన కేబుల్ వ్యవస్థ, నీటి ఊటలు, మనిషికి, జీవకోటి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వాడుతున్నాయని, వెంటనే వేములవాడలో తొలగించాలని కోరారు. ఈ కార్యక్రంలో అజ్జ వేణు, కెవి అనసూర్య పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి అభిమానాన్ని పెంచుకోవాలి

**సూర్య బోయినపల్లి**



పాఠ్య పుస్తకాల్లో ఉండేది మాత్రమే సైన్స్ కాదని, మన చుట్టూ ఉన్నదంతా సైన్సే అని, సైన్సును ఆచరించకుండా సజీవులే కాదు జీవ ప్రపంచం కూడా క్షణం సేపు మండపేట సాగించలేవని జన విజ్ఞాన వేదిక ఉమ్మడి జిల్లా వ్యవస్థాపకులు సి. రామ రాజు అన్నారు. జనవిజ్ఞాన వేదిక బోయిన్పల్లి మండల స్థాయిలో వెంకట్రావు పల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన విజేతల సభలో ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల ఆసక్తిని అభిమానాన్ని పెంచుకోవాలని ఉద్బోధించారు. కార్యక్రమ కన్వీనర్ గుండు నరసయ్య ఆధ్వర్యంలో చేప ట్టగా మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు రామరాజు డిక్షనరీలు బహుకరించారు. విజేతలకు మండలం విద్యాధికారి శ్రావణ్ కుమార్ ప్రశంస పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సభ విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్**

**సూర్య వేములవాడ**



వేములవాడలో జరిగిన సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజే శారు. వేములవాడ నియోజకవర్గానికి 1000 కోట్ల నిధులను కేటాయిం చడం, ఈ వేములవాడ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల్లో చేయని పనులు పది నెలల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని వారన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పనిని తూచా తప్పకుండా నెరవేస్తున్న పెద్దలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వేములవాడ పట్టణ ప్రజల తరపున రాజన్న భక్తుల తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, అన్నారం శ్రీనివాస్, పులి రాంబాబు గౌడ్, అబ్దుల్ రజాక్, తంగేళ్ల గణేష్, తోట రాజు, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, తోట లహరి, కుతాటి రాజేశం, కొక్కుల రాజు, నాగుల మహేష్, పోతుగంటి వెంకన్న, మర్రిపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## మూల మలుపులు నరకపు ద్వారాలు

**సూర్య ముస్తాబాద్**



నామపుర్, గూడెం గ్రామాల మధ్యలో గల నమాపూరు కెనాల్ వద్ద అతి పెద్ద మూలమలుపు, అటు ఇటు చెట్ల పొదలు కమ్మీవున్నాయి. అటు నుంచి వచ్చే వాహనం ఇటుగా వచ్చే వాహనం అవి దాటే వరకు తెలియదు ఏమీ జరుగుతుందని, అలాంటి ములా మలుపు వద్ద గతములో 6గురు చనిపోయారు. ఒకరు లారీ ఢీకొనడములో, మరొకరు బస్ డీ కొనడముతో, ఇలా ఎంతో మంది ఇదే మూల మలుపు వద్ద ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నేటికీ ఈ ములను సవరించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ఇలా ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఈ మూల మలుపును, చెట్ల పొదలను పూర్తి స్థాయిలో తొలగించాలని స్థానికులు అంటున్నారు.

## వరి కొయ్యలను కాల్చొద్దు

**సూర్య గంభీరావుపేట**



వరి కొయ్యలను కాల్చడం వలన తీవ్ర నష్టాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి సలవుద్దిన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ఇతర పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి ఆరోగ్యం, పర్యావరణం, రైతుల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. మండల ఏఈఓ లు ఎప్పటి కప్పుడు వరి కొయ్యలు కాల్చడం వల్ల కలిగే నష్టాలు వాతావరణ పరిస్థితుల వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాలొన్నారు.

# నిరుపేదల హక్కుల పరిరక్షణ నా బాధ్యత

## - ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి - ఇందిరా భవన్‌లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**సూర్య, జగిత్యాల**

హెూదా ఉన్నా లేకపోయినా నిరుపేదల హక్కుల పరిరక్షించడం నా బాధ్యత అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలిపారు. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల మత్స్యకారులు గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.మత్స్యకారుల వల, చేపలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ చేప పౌష్టిక ఆహారంగా ఆరోగ్యం చేకూర్చుతుందని పేర్కొన్నారు. చేప నాకు ఇష్టమైన ఆహారం అని, చేపల వృత్తిని ప్రోత్సహించేలా చెరువులు, కుంటల పై చేపలు పట్టే అధికారం ఆ గ్రామ మత్స్యకారులకు



కల్పించినట్లు వెల్లడించారు.చెరువులో నీరు ఉన్నంత కాలం మత్స్యకారుల సహకార సంఘానికి మాత్రమే అధికారం ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, కుంట లు పునరుద్ధరించాలని ఆలోచనతో హైడ్రా తెరపైకి తీసుకువచ్చారన్నారు.అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు చెరువులు పునరుద్ధరించడం, చెరువులను రెవెన్యూ అధికారులు సంరక్షించాలని సూచించారు. బఫర్ జోన్లో నిర్మించిన అక్రమ నిర్మాణమే అవుతుందన్నారు. చెరువులు మురికి నీరు నిల్వ చేసేందుకు కాదు.రైతులకు సాగు నీరు అందించేందుకు, మత్స్య కారులకు చేపల వృత్తి ప్రోత్సహించేందుకు అని అన్నారు.మూసి నది పరీవాహక నివాసితు లకు పునరావాసం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.మూసి నది పునరుజ్జీవం చేయ డంలో చెక్ డ్యాం నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కుల వృత్తులకు ప్రోత్సాహం అందించాలని అన్నారు.కుల వృత్తులకు పరిరక్షించుకుంటూ, విద్యా అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ తెలిపారు.చింతకుంట చెరువులో ఎకరం పన్నెండు గుంటల భూమి ఇచ్చిన అండగా నిలిచినట్లు చేప్పుకున్నారు. దళితులు ఉన్నచోట ప్రభుత్వ భూములు ఉన్న చోట హక్కులు కల్పించినట్లు తెలిపారు. చెరువులో గుర్రపు డెక్క తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువులు కుంటలు శుద్ధి చేసే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక గంగపుత్ర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యల**

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో వచ్చే డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా మహెూత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ క్రీడా పోటీలను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరితోపాటూ దివ్యంగులు సమానమేనని, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.తాను రాజకీయాలలోకి



రాకముందే రోటరీ క్లబ్ ఆఫీస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నానని తెలిపారు. బ్యాటరీ సైకిల్స్,కృత్రిమ కాలు, చేతు అవయవాలు అందజేయటం జరిగిందని వివరించారు.డబల్ బెడ్ రూం ఇండ్లలో 5 శాతం దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించి మంజూరు చేయటం జరిగిందనీ, ఇంకా పొందని దివ్యంగులకు గ్రౌండ్ ఫ్లోర్‌లో కేటాయించడం జరుగుతుందన్నారు.ఈ క్రీడలకు సంబంధించి ముగింపు సంబరాల్లో తన వంతుగా విజేతలకు బహుమతులందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, కౌన్సిలర్ చుక్క నవీన్, ఎస్జిఎఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మి రాం నాయక్, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, డివైఎస్వో రవి కుమార్, జిల్లా బాలల సంరక్షణ అధికారి హరీష్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొడిసెల గంగాధర్, దివ్యంగ సంఘ నాయకులు లంకదాసరి శ్రీనివాస్, జాన్సన్, సత్యనారాయణ, వ్యక్తిత్వ వికాశం నిపుణుడు అజీజ్, శ్రవణ్, బాబా పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంపాలన దినోత్సవం

**సూర్య బుగ్గారం**



మండలంలోని వెలుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాల, బాలికలు ఉపాధ్యా యినీ, ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. బాల బాలికలు తరగతి గదిలో బోధించిన తీరు ఆకట్టుకుంది. తరగతి గదిలో మంచి వ్యవహార శైలితో బోధించిన ముగ్గురు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. న్యాయ నిర్ణేతగా సీ ఆర్ పి పురుషోత్తం వ్యవహరించారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్వయం పాలన దినోత్సవం విద్యార్థులలో క్రమశిక్షణ, అంకిత భావం అలవడుతుందని పేర్కొన్నారు. సభా వేదికపై విద్యార్థులకు జంకు లేకుండా మాట్లాడడం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్రీనివాస్, రాజేశం, శారద, మంజుల నరసయ్య, కిరణ్ కుమార్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే గంగా పుత్రులకు చెరువులపై అధికారం

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



కాంగ్రెస్ హయంలోనే గంగా పుత్రులకు, సొసైటీలకు పూర్తి స్థాయిలో చెరువులపై అధికారం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణ గల్ఫ్ గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ కార్యక్రమం లో పాల్గొని జెండాఆవిష్కరణ చేశారు.అనంతరం ఎమ్మెల్యేకి గంగ పుత్ర సంఘం సభ్యులు చేపలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజ కవర్గంలో మత్స్య కార్మికులు చనిపోతే,కాలయాపన లేకుండా 5 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కులు అందజేయటం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారులకు అండగా ఉంటుందన్నారు. జగిత్యాల నియోజ కవర్గం లో ఇటీవల మరణించిన 8 మందికి కలెక్టరేట్ లో ప్రోసీడింగ్ కాపీ లు సిద్ధం చేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగాపుత్ర సంఘం అధ్యక్షులు తిరుపతి, కౌన్సిలర్ జుంభర్తీ రాజ్ కుమార్, డైరెక్టర్ ఆరుముళ్ళపవన్, నాచుపల్లి రెడ్డి, మాజీ ఎంపీటీసీ తురగ రాజీ రెడ్డి, సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య, శ్రీనివాస్, సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయానికి నష్టం

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో కొందరు రియల్టర్లు లే - ఔట్ లేకుండా నిర్మిస్తున్నారని వీటి వల్ల మున్సిపల్ ఆదాయానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని బీజేపీ కౌన్సిలర్ పెండెం గణేష్ అన్నారు. పట్టణంలోని నేషనల్ హైవే -63 జాతీయ రహదారిని అనుకొని కేవలం 45 అడుగుల మీదనే సర్వే నెంబర్ 1362/1363లో అక్రమంగా రోడ్డును ఆక్రమించి నూతన నిర్మాణం చేస్తున్నారని గణేష్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి గురువారం వినతి పత్రం ఇచ్చారు. నేషనల్ హైవే మీద 100 ఫీట్లు వదిలి నిర్మాణం చేయాలని, కానీ కొందరు రియల్టర్లు వాళ్ళ స్వలాభం కోసం మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కి ఈ అక్రమ నిర్మాణాలు చేబడుతున్నారన్నారు. నేషనల్ హైవే నుండి ఆదర్శనగర్‌కు వెళ్లేందుకు 80ఫీట్లు రోడ్ ఉండాలని మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం కూడా చేసారని, భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని కావున మోఖాపై తగు విచారణ జరిపి అక్రమ నిర్మాణాన్ని నిలిపి వేయాలని ఆయన వినతి పత్రంలో కోరారు.

# చార్జింగ్ పెడుతుండగా ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం బాలపల్లిలో గురువారం బ్యాటరీతో నడిచే ద్విచక్రవాహనం దగ్ధమై ఇంటకి మంటలంటుకున్నాయి. గ్రామానికి చెందిన బేతి తిరుపతిరెడ్డి కొద్ది రోజుల క్రితం ఎలక్ట్రిక్ కొత్త వాహనం కొన్నాడు. రోజులాగే ఇంటి ముందు చార్జింగ్ పెట్టిన తిరుపతిరెడ్డి పొలంలోకి వెళ్లిన కొద్దిసేపటికే ఇంటి నుంచి మంటలు వ్యాపించాయి. ఘటన విషయం తెలుసుకున్న జగిత్యాల అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో ప్రమాదస్థలికి చేరుకొని సమయస్ఫూర్తితో మంటలను ఆర్పివేశారు. కాగా ఈ ఘటనతో ఇంటి ప్రధాన ద్వారంకు మంటలంటుకుని కాలిపోయింది. అంతేకాకుండా ద్విచక్రవాహనంలో కొంత నగదును దాచిపెట్టుకున్నట్లు బాధితుడు పేర్కొంటున్నాడు. ఈ ప్రమాదంలో డబ్బులు కూడా కాలిపోయాయి. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియనప్పటికీ ఈ ఘటన ప్రస్తుతం ఎలక్ట్రిక్ బైక్‌లు వినియోగిస్తున్న వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సుశీల్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్‌ను ఆహ్వానించగా ముఖ్యమైన పర్యటనల నేపథ్యంలో వివాహానికి హాజరు కాకపోవడంతో మరుసటి రోజు గురువారం మంజుల, సుశీల్ నివాసానికి వెళ్లి నూతన దంపతులను ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలెంధర్ రెడ్డి, నాయకులు గెల్లు శ్రీనివాస్, సొంషెట్టి రమేష్, గాజుల విజయ్, కూసంగి రత్న కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఇందిరానగర్ గ్రామస్తులు

**సూర్య జగిత్యాల**



బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరానగర్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కృషితో రాష్టంలోనే తొలి ఎస్సి గ్రామపం చాయతీ ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువా రం కలిసి ధన్యవాదాలు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయా లని ఎమ్మెల్యేను కోరగా, గ్రామ పంచాయతీకి స్థలం గుర్తించాలని అవస రమైన నిదులు మంజూరు చేస్తా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిర మ్మ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తాం అన్నారు. దళిత బిడ్డలు ఆత్మ గౌరవంతో పరిపాలన చేసుకోవడం కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన గ్రామ పంచాయతీ మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డా.పూడూరు ప్రభాకర్,నారపక సుదర్శన్,పూడూరు రమేష్,నరపక రమేష్, పూడూరు శేఖర్,మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమల రాజ్ కుమార్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 22 నవంబర్ 2024



# ముదిరాజుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరిస్తాం - రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పాలన

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకంగా ప్రజా పాలన కొనసాగుతుందని, ముదిరాజుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని పెగడపల్లి గ్రామంలో జాతీయ మత్స్యశాఖ దినోత్సవ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మత్స్యశాఖ లోగోను ఎమ్మెల్యే విజయరమణ రావు ముదిరాజ్ కులస్తులతో, స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మత్స్యశాఖ జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ముదిరాజులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ ముదిరాజులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ముదిరాజులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుందన్నారు. గ్రామాల్లో చెరువులు,





కుంటలు, శిఖం భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, అన్యక్రాంతమైన భూములను గుర్తించి చెరువు సరిహద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముదిరాజులకు ఉచిత చేపల పంపిణీ కోసం రూ.500/- కోట్లు ఖర్చు పెడతామని చెప్పిందని కానీ ముదిరాజులకు ఉచిత చేపల పిల్లల కోసం రూ 60 కోట్లే ఖర్చు పెట్టి రూ 500 కోట్లు ఖర్చుపెట్టినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే యాసంగికి నాణ్యమైన చేపలను ముదిరాజు సోదరులకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన చేప పిల్లల అప్పులను ప్రస్తుత ప్రభుత్వం కడుతుందన్నారు. ముదిరాజులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్వాలన్నారు. గ్రామంలోని నక్కల గొర్రె పునర్నిర్మాణం కోసం, అదేవిధంగా మత్స్యకారుల భవన నిర్మాణం కోసం, గొలుసు కట్టు చెరువుల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అప్పటి కాకతీయుల, నైజాం పాలకుల సమయం లో గొలుసు కట్టు చెరువులు ఉద్భవించాయన్నారు. ఆ చెరువుల నిర్మాణం వల్లనే ప్రస్తుతం మత్స్యకారులకు సంపద కలుగుతుందన్నారు. రాష్ట్రంలో (అక్కన్న, మాదన్నలు) కేటీఆర్ హరీష్ రావులు రాష్ట్రంలో పరిపాలన విధానంపై గత 10 సంవత్సరాలలో అక్రమంగా సంపాదించిన సొమ్మును ఖర్చు చేస్తూ విష ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయని, ప్రాజెక్టులు నిండాయని చివరి వరకు కాల్వ నీళ్లు వస్తాయని రైతులు సంతోషంగా పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, మాజీ ఎంపీటీసీ సుంకం నిర్మల మల్లారెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తూడి సదయ్య, ఉపాధ్యక్షులు కల్వల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పెండెం సతీష్, సభ్యులు తూడి రవి, తూడి వెంకటేష్, తూడి వినోద్, చొప్పరి సాయిరాం, చినవేన రాజేందర్, రెడ్డి అంకుష్, నాయకులు రానవెన శ్రీనివాస్, ఈర్ల శ్రీనివాస్, మాదాసి సతీష్,జిన్న రామచంద్రారెడ్డి, నక్కల గిరి, పింగిలి మల్లారెడ్డి, అల్లం సదయ్య, సునీల్ రావు, తూడి శ్రీకాంత్, రమణారెడ్డి, ముస్కు మధు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రమేష్ ,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో మత్స్య శాఖ దినోత్సవ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామం లో ముదిరాజ్ ల ఆధ్వర్యంలో గురువారం జాతీ య మత్స్యశాఖ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ లు మత్స్యకార సంఘం గ్రామ అధ్యక్షుడు కలవెన రాజయ్య మత్స్యశాఖ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మత్స్యకార కుల నాయకులు కలవేన రాజయ్య, సంపత్ లు మాట్లాడుతూ గ్రామంలో కుంటలు, చెరువు లు కబ్జాకు గురి అవుతున్నాయని అన్నారు. దీని పై కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ జెండా ఆవిష్కరణలో ముదిరాజ్ సం ఘ నాయకులు జునువాల కలవేన శ్రీనివాస్, చాట్ల సదయ్య కలవేన శ్రీనివాస్, కలవేన రాజు, శానవేన నాగరాజు కలవేన రాము, కలవేన ఓదెలు కలవేన మల్లయ్య చొప్పరి శంకర్, కలవేనా శంకర్, సుతారి కలవేన శ్రీనివాస్, కుమారస్వామి సంతోష్, మల్లయ్య పాల్గొన్నారు.

## పలు కార్యక్రమంలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో తన అభిమాని గడుసు మహేష్ పుత్రుడు మహిరాన్ష్ పుట్టు వెంట్రుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నారు. బాబు ను ఆశీర్వదించారు. అలాగే ఆకుల తిరుపతి కూతురు నూతన వస్త్రాలంకరణలో పాల్గొని,కుమారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ కమాన్ పూర్ మండలం పార్టీ నాయకులు, గుండారం నాయకులు పాల్గొన్నారు.

## ఐఏయల్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య-సుల్తానాబాద్**



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో ఈనెల 30న హన్మకొండ లో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించారు. “భారత రాజ్యాంగం”, “వృత్తిలో నీతి శాస్త్రం” అనే అంశాలపై ఈనెల 30న, డిసెం బర్ 1న హన్మకొండలోని హరిత హొటల్‌లో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవా దులకు సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయ ర్స్ రాష్ట్ర మహాసభ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్లు మెరుగు సుభాష్, కొత్త పల్లి చిరంజీవిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధా న కార్యదర్శి జోగుల రమేష్, ఎజిపి దూడం ఆంజనేయులు, న్యాయవాదు లు ఆవుల లక్ష్మి రాజం, మేకల తిరుపతిరెడ్డి, ఆవునూరి సత్య నారాయణ, వేపూరి తిరుపతి, సామల రాజేంద్రప్రసాద్, ఆవుల శివకృష్ణ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకు బెదిరింపులు

**- చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వినతి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో హుస్సేన్ మియా వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అడుకున్నందుకు బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, తహశీల్దార్, ఎస్సైలకు గ్రామస్తులు మిట్టపల్లి శ్రీనివాస్, కలవెన సదా నందం, రవిలు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన సంపత్, ఆంజనేయు లు అనువారు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సక్రమంగా ధాన్యం దిగుమతి చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- వసుంధర రైస్ మిల్లులో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ**

**సూర్య-సుల్తానాబాద్**



రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతి చేసే ప్రక్రియ సక్రమంగా త్వరితగ తిన జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. మున్సి పల్ పరిధిలోని పూసాల ప్రాంతం లో ఉన్న వసుంధర రైస్ మిల్లును కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం వివరాల రిజిస్టర్‌లను పరిశీలించారు. ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకునేలా చూడాలని, వాహనాలను వెయిట్ చేయకుండా, అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు, రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు. ధాన్యం కొనుగోలు వివరాలను త్వరితగతిన ఓపిఎంఎస్ వెబ్ సైట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం చొరవ తీసుకోవాలి

**- జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ పోతరవేన క్రాంతి**

**సూర్య మంథని**



ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని లోని బోయినపేట నుండి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీగా వచ్చి పలు విన్యాసాలు, సాంస్కృతిక కార్య క్రమాలతో ఉత్సవాలను మంథని మత్స్యకారులు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా మత్స్యశాఖ పెద్దపెల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి మాట్లాడుతూ ప్రస్తుత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో మత్స్య కార్మి కుల సహకారం ఎంతో ఉందని సరైన రీతిలో ప్రభుత్వ పథకాలను ఏర్పాటు చేసి మత్స్య కార్మికులను ఆదుకోవాలని, అంతేకాకుండా ప్రతి సంవత్సరం నాసిరకం చేప పిల్లలతో మత్స్యకారులు ఎన్నో రకాలుగా నష్టపోతున్నారని, దీనికి బదులుగా నగదు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని లేనియెడల ఉత్త మమైన చాప పిల్లలను సకాలంలో మత్స్యకారులకు అందించాలని కోరారు. అంతకాకుండా మత్స్యకారులకు సంబంధించి ఇన్సూరెన్స్‌లో మరియు చేయూత కోసం ప్రభుత్వం ఆలోచన చేసి వీరి ఉన్నతికి కావలసిన ప్రణాళికను ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బని సమ్మయ్య, పోలు కనుక రాజ్,అంకరి కుమార్,గంధం వెంకట స్వామి, బయ్యా రాజేష్, కుంట బద్రి, సబ్బనీ సంతు, బొజ్జ శ్రీనివాస్, డిష్ రాజ్, పోలు శివ, మబ్బు నాగరాజ్,గుండా సాగర్, పోలు కృష్ణా, బయ్య జగదీష్, నడిపిరాజ్, జడిగల లక్ష్మణ్, అంకరి శివ మరియు పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ఆమోదం,ఆత్మగౌరవ కార్నర్ సభలు

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రామగిరి మండల కేంద్రంలో డిసెంబర్ 1వ తేదీన జరిగే భారత రాజ్యాంగ ఆమోద దినం, ఆత్మగౌరవ సభ జరుగుతుందని సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు(గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి బత్తుల శంకర్ తెలిపారు. ఈ వేదికను గురువారం వారు పరిశీలించడం జరిగిందిాజ్యాంగం ఆమోద దినమైన నవంబర్-26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్-6 వరకు జరిగే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం, ఆత్మగౌరవ సభలకు ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావును, రామగిరి ఎస్.ఐ పెట్టం చంద్ర కుమార్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పక్షాన ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది.

# పాత భవనాలకు రంగులు వేసి ప్రారంభించారు

## - మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

**సూర్య సిరిసిల్ల టౌన్**




గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను తామేచేసినమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు.బుధవారం రోజున వేములవాడలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చేసిన ప్రతి పని గత ప్రభుత్వం మంజూరు చేసనయని గుర్తు చేశారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పాల్గొని ఘాటుగా స్పందించారు. వేములవాడ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన నిప్పులు చేరిగారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రభుత్వ పర్యటన కాకుండా రాజకీయ పర్యటన సాగిందని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను విమర్శించడమే పనిగా పెట్టుకొని తిట్లు, ఓట్లు తప్ప రాష్ట్రానికి రేవంత్ రెడ్డి చేసిందిఏం లేదని అన్నారు.వారిని తలచుకోకుండా ఏ సభ జరగలేదని, రామ జపం చేసినట్లు కేటీఆర్ జపం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల కు నిదర్శనం బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనని,రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు.22 గుంటల ఉన్న రాజన్న ఆలయ స్థలాన్ని 30 ఎకరాలకు పై సమకూర్చిన ఘనత బిఆర్ఎస్ దేఅని అన్నారు.కెసిఆర్ ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల మంజూరు చేస్తే సిరిసిల్లకు మెడికల్ కళాశాల మంజూరై మొదటి సంవత్స రం పూర్తయిందని వేములవాడ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మెడికల్ కళాశాల మంజూరు చేసినట్లు ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని 11 నెలలు ఏం అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చిందో శ్వేత పత్రం విడుదల చేసి ఎల్బీ స్టేడియంలో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. గత ప్రభుత్వాయంలో నిర్మించిన భవనాలకు సున్నాలు వేసి ప్రారంభిస్తున్నారని సుంకే రవి శంకర్ అసహనం వ్యక్తం చేశారు.మూసి ప్రక్షాళనను స్వాగతిస్తున్నామని హైడ్రా పేరుతో పేదల పొట్ట కొట్టొ ద్దన్నారు.కాంగ్రెస్ సర్కార్ 6 గ్యారెంటీలతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి,జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గుండ్లపల్లి పూర్ణ చందర్,మ్యన రవి,బొంపల్లి సురేందర్రావు, దార్ల సందీప్, కుంబాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9వ తేదీ లోగా పట్టభద్రులు, టీచర్స్ ఓటరు నమోదు చేసుకోవాలి

**- ఆర్డీవో ఎస్ రాజేశ్వర్**

**సూర్య వేములవాడ**



వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఎస్ రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు కార్యక్రమం మళ్లీ ఈ నెల 23 నుండి డిసెంబర్ నెల 9వ తేది వరకు ఉంటుందని ఆర్డీఓ తెలిపారు. అహార్హులైన పట్టభద్రులు, టీచర్స్ ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటరు నమోదు చేయించుకోవాలని ఆర్డీఓ కోరారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు చేసుకున్న వారి జాబితా ఈ నెల 23న ప్రకటించబడునన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగుతుందన్నారు. ఫామ్ 6,7,8ల ద్వారా ఓటరుగా నమోదు, చేర్పులు, మార్పులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాజకీయపార్టీల ప్రతినిధులు వి. నిత్యానందరావు (కాంగ్రెస్), పోలాస నరేందర్, హన్మాండ్లు (బిజెపి), సీహెచ్ రామస్వామి గౌడ్ (టిడిపి), పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మండల తహశీల్దార్ ఎస్ మహేష్ కుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీమ్ పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్, కే కే లకు అభినందనలు

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



వేములవాడలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపింది.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో మొట్టమొదటిసారిగా వేములవాడ పట్టడానికి విచ్చేసిన రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు సిరిసిల్ల ప్రాంతం నుండి వేలాదిగా కార్యకర్తలు మహిళలు తరలి రావడానికి హర్షిస్తున్నట్లు తెలిపారు.నిన్న ఒక్కరోజే రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు 1000 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం సంతోషంగా ఉందని ఈ నిధులకు కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, కత్తెర దేవదాస్, ఆకునూరి బాలరాజు, ఎల్లా బాల్రెడ్డి, కాసర్ల రాజు, నక్క నరసయ్య, చెన్నమ నేని కమలాకర్ రావు, రెడ్యా నాయక్, భీమారం శ్రీనివాస్, గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డ్స్, టై, బెల్ట్ వితరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం లోని గంగారం గ్రామానికి చెందిన అంకటి సురేందర్ రెడ్డి (లాయర్) జడ్పిహెచ్ఎస్ గంగారం పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు, టై, బెల్ట్ లను పంపిణీ చేసి వారి సౌజన్యతను చాటుకున్నారు. అనంతరం విద్యార్థులతో వారి అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. స్వగ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏదో ఒక సాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, ఏఏపీసి చైర్మన్ రాణి, ఎస్టియు జిల్లా బాధ్యులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులు న్యాయమూర్తి పద్మ సాయి శ్రీ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు వారికి జరిగే ఇబ్బందులను గూర్చి వారి హక్కుల కొరకై భారత రాజ్యాంగంలో ఫోక్సో చట్టం, గుడ్ టచ్.... బ్యాడ్ టచ్.... డ్రగ్స్, బాల్య వివాహాలు, మోటార్ యాక్ట్ లపై అవగాహన కల్పించారు. చిన్న పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను, ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన బాలికలు 21 సంవత్సరము నిండిన వారికి వివాహము చేయాలని అన్నారు. ఈ సదస్సులో జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జీ హెడ్ మాస్టర్, ప్యానల్ అడ్వకేట్ యతిపతి అరుణ్ కుమార్, ఏఎస్ఐ సత్యనారాయణ, లీగల్ సెల్ శైలజ, స్వరూప, హుజురాబాద్ మండలం లీగల్ సలహాదారు మంతెన తిరుపతి, సంధ్యల వెంకన్న, చల్లూరి రాజు, పులుగు లతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మం డలం రత్నాపూర్ గ్రామా నికి చెందిన జిడికే-2 ఇంక్లైన్ రిటైర్డ్ పీఓఏ కొండు రవీందర్ రావు-ప్రభుత్వ టీచర్ ప్రశాంతరాణిల కుమారుడు కొండు అభినవ్- సౌమ్యల వివాహం సెంటినరీ కాలనీ లోని సాయిరాం గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్( ఆపరేషన్స్ అండ్ ఈఅండ్ఏం) డి.సత్యనారాయణ రావు, ఓసీపీ-1 డిజిఎం కాశి విశ్వేశర రావు, రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, ఐఎన్టీయుసి నాయకులు జక్కుల దామోదర్ రావు, రాజేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రప్పింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన లక్ష్మిప్రియ

**సూర్య, వీణవంక**



హుజురాబాద్లో నివసిస్తున్న వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన కాయిత సరిత రాజేందర్ల కుమార్తె లక్ష్మి ప్రియ బుధవారం ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్లో జరిగిన నేషనల్ గ్రప్పింగ్ పోటీలలో మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు కుటుంబ సభ్యులు గురువారం తెలిపారు. గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఘన్ముకుల వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్యాలయ అధికారుల వివరాలు ఉండాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంతంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆ శాఖ అధికారి పేరు, ఫోన్ నెంబర్లు కార్యాలయం ముందు ప్రదర్శించాలని సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆ శాఖ అధికారి పేరు, ఫోన్ నెంబర్ రాసిన బోర్డు ఉండాలని అన్నారు. ఆయా కార్యాలయాల్లో అధికారుల ఫోన్ నెంబర్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వివరాలను ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కదిరె రమేష్, కొంకట చంద్రయ్య, దాట్ల రత్నాకర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 17వ డివిజన్ లో గుండె పరీక్షలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



గురువారం రోజు 17th డివిజన్ సంతోష్ నగర్లో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ అనుము రాములు ఆధ్వర్యంలో ఈమధ్య గుండెకు సంబంధించిన వ్యాధులతో కాలం చేస్తున్న సందర్భంలో నియోజకవర్గం అభివృద్ధితోపాటు ప్రజల ఆయురారోగ్యాలు కూడా బాగుండాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన కరీంనగర్ మెడికవర్ వారి చేకొన్ని రకాల టెస్టులు చేసి వారి ఆరోగ్య స్థితిగతులపై ప్రజలకు చెప్పడం జరిగినది ఇందులో ముఖ్య అతిథి పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కార్పొరేటర్ సాగంటి శంకర్, బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేశం, లక్ష్మణరావు, మార్క రాజు, సుధాకర్, రమేష్, రామ్ రెడ్డి, రాజు గౌడ్, బి శంకర్ నాయక్, పాల్గొన్నారు.

## కీచులాటపల్లె పంచాయతీ కార్యదర్శికి సస్పెన్షన్

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య జూలపల్లి**

మండలంలోని కీచులాటపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న భాను ప్రసాద్కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. గత జులై నెలలో నిర్వహించిన బదిలీలలో ఓదెల మండలం కొలనూరు నుండి కీచులాటపల్లె పంచాయతీ కార్యదర్శిగా వచ్చిన భాను ప్రసాద్ కొలనూరు గ్రామంలో పౌల్ట్రీ ఫారం విషయంలో వార్డు సభ్యులు దొడ్డే శంకరయ్య గత సంవత్సరం జిల్లా కలెక్టర్కు పంచాయతీ కార్యదర్శిపై ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ నిర్వహించిన మండల అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సంజాయిషి నమ్మశక్యంగా లేదని జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శి జె.భాను ప్రసాద్ను సస్పెన్షన్ చేశారు.

## ఓసిపి3 ని సంధార్శించిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్ ను డైరెక్టర్ (పిపి, మరియు పా) జి.వెంకటే శ్వర్ రెడ్డి సంధార్శించారు.వారు ముం దుగా ఓసిపి 3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. క్వారీ లోపలికి దిగి పైలట్ క్వారీలో బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా ను పరిశీలించారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ & ప్లానింగ్, పా జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. వారి వెంట వెంట ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, జీఎం ఎస్టేట్స్ రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, డిజిఎం ఏరియా వర్క్ షాప్ ఎర్రన్న, ఓసిపి-3 మేనేజర్ భరత్ కుమార్, సర్వే అధికారి నర్సింగ రావ్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర అధికారులు ఉన్నారు.

# నవంబర్ 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం

## - కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగుల కమలాకర్
## - దీక్షాదివాస్ సభకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కవులు, కళాకారులు, ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులు, నాయకులతో కరీంనగర్ నగరంలో నవంబర్ 29 న ఘనంగా దీక్షాదివాస్ కార్యక్రమం చేస్తామని కరీంనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఇందులో భాగంగా గురువారం రోజు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వి రామకృష్ణ రావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లలతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు కరీంనగర్ లోనే దీక్షాదివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబోయే ఏర్పట్లలో భాగంగా రెండు చోట్లా దీక్షాదివాస్ సభ కోసం స్థల పరిశీలన చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదంతో కరీంనగర్ నుండి నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన నేపథ్యంలో ఆ రోజున దీక్షాదివాస్‌ను కరీంనగర్‌లోనే చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీస్కుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గత 60 సంవత్సరాలుగా పోరాటం చేసినా ఆనాటి రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ఉద్యమాన్ని వాడుకున్న పరిస్థితులు కళ్లారా చూశామని గుర్తు చేశారు. కానీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కావాలని కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే గొప్ప నినాదం తో ఆనాడు కరీంనగర్ జిల్లా నుండే నవంబర్ 29 న ఆమరణ నిరహార దీక్ష కోసం సిద్దిపేట బయలు దేరారని గుర్తు చేశారు. దీక్షకు బయదేరిన కేసిఆర్ అలుగునూరు ప్రాంతాల్లో అరెస్టు అవడం ఉద్యమం ఉవ్వెత్తున సాగడంతో తదనంతరం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ ఉద్యమానికి పెట్టింది పేరు కరీంనగర్ జిల్లా అని గుర్తు చేశారు. నగరంలోని తీగలగుట్ట పల్లి నుండే కేసిఆర్ దీక్షను చేపట్టేందుకు బయలుదేరారు కాబట్టే ఆరోను దీక్షాదివాస్ గా చేయడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 29 న పెద్ద ఎత్తున దీక్షాదివాస్ కార్యక్రమం చేపట్టబోయేందుకు నగరంలో రెండు చోట్లా సభ కోసం స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలంను గుర్తించి అధిష్టానం కు పంపిస్తామని తెలిపారు. కరీంనగర్ లోనే కేసిఆర్ దిక్షకు వెల్లారు కాబట్టి దీక్షాదివాస్ కార్యక్రమం అక్కడే చేయాలని అధిష్టానం నిర్ణయం తీస్కుందన్నారు. దీక్షాదివాస్ కార్యక్రమం ను కవులు, కళాకారులు, ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, తదితరులతొ గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. దీక్షాదివాస్ సభ కోసం సుభాష్ నగర్, అలుగునూరు ప్రాంతాల్లో రెండు చోట్ల స్థలాలను చూశామని అందులో ఒక చోట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్థలం పై పార్టీకి నివేదిక అందించి దీక్షాదివాస్ ఏర్పాట్లు ప్రారంభం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కంసాల శ్రీనివాస్, నక్క పద్మ కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు కర్ర సూరి పాల్గొన్నారు.

## టిఎస్ సెట్ పరీక్షలో అర్హత సాధించిన శ్రీ చైతన్య అధ్యాపకుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక మంకమ్మతోటలోని శ్రీ చైతన్య డిగ్రీ మరియు పి.జీ. కళాశాలకు చెందిన అధ్యాపకుడు, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టి. ఎస్. సెట్ పరీక్షలో అర్హత సాదించాడని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతమైన భోదన అనేది నిరంతర అభ్యసన ద్వారా మాత్రమే సాధ్యమని, ఆ దిశగా కృషి చేస్తున్న తమ కళాశాల అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాల ఫుడ్ సైన్స్ విభాగధిపతి జి.మహేష్ జీవశాస్త్రంలో అర్హత సాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తుంటే అడ్డుకున్న గ్రామస్తులు

**- ఫిర్యాదులను పెడచెవునా పెడుతున్న రెవెన్యూ అధికారులు**

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో గుట్ట ప్రాంతంలో ఉన్న మట్టిని ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇరుకుల్ల గ్రామములో నిర్మిస్తున్న ఇటుక బట్టి నిర్మాణానికి తరలిస్తున్నారు.తహసిల్దార్ కు పలుమార్లు ఫిర్యాదు చేయగా ఆర్ఐ స్థలాన్ని పర్శిలించి మట్టిని తీస్తున్న వక్తులని చట్లేకుండా తీయకూడదు అని అధికారులు మందలించారు. పట్టా భూమి అయినా ఇతర భూమిఐనా అనుమతులు లేకుండా తీయకూడదు అని అధికారులు హెచ్చరించిన కూడా మళ్ళీ తేది 20/11/2024వ రోజున రాత్రి జేసిబి, లారీలతో మట్టిని తరలించారు. అధికారులు మట్టి తీస్తున్న వారితో చేతులు కలిపి గుట్ట ప్రాంతం లోని మట్టిని కాళీ చేశారు.గుట్ట ప్రాంతం భూమికి హద్దులు నిర్మించాలని అలాగే చెరువులు, కుంటలకి ప్రభుత్వ భూములను సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలనీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాశిపాక రాకేష్, కాంగ్రెస్ పార్టీ వినియర్ నాయకులు రమేష్ కోరారు.లేనిపక్షంలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## అమెరికాలో జరగబోయే వరల్డ్ ఆఫ్ కాంక్రేట్ సదస్సుకు మేయర్ కు ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జనవరి 21 నుండి 23 వరకు అమెరికాలో జరగబోయే వరల్డ్ ఆఫ్ కాంక్రేట్ సదస్సుకు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావుకు ఆహ్వానం లభించింది. వరల్డ్ ఆఫ్ కాంక్రేట్ సంస్థ 50వ వార్షికోత్సవంను పురస్కరించుకొని అమెరికా లాస్ వేగాస్ కన్వెన్షన్‌లో పెద్ద ఎత్తున సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావుకు సంబంధిత సంస్థ ఆహ్వానం పంపింది. గత 50 సంవత్సరాలు కన్ స్ట్రక్షన్ ఇండస్ట్రీలో సేవలందించిన ఈ సంస్థ తన వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటూ వివిధ రకాల అత్యాధునిక టెక్నాలజీ సంబంధించిన పరికరాలను, మెటిరియల్స్‌ను ప్రదర్శిస్తూ సదస్సును ఏర్పాటు చేసింది.

## రామాలయంలో కొనసాగుతున్న ఆధ్యాత్మిక ప్రవచనాలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపెల్లి పట్టణంలోని రామాలయంలో గత కొన్ని రోజులుగా ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆధ్యాత్మిక గురువుల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.

## జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన పోటీలలో పారమిత విధ్యార్థుల జయకేతనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంధాలయంలో నిర్వహించిన పోటీలలో స్థానిక పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.సాన్విత వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి, ఎమ్. సాయి అన్న చిత్రలేఖనం పోటీలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సంధర్భంగా ఈ నెల 14 నుడి 20 వరకు కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంధాలయం వారి అధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో 9వ తరగతి చదువుతున్న బి.సాన్విత (ప్రథమ), చిత్రలేఖనం పోటీలో 7 వ తరతి చదువుతున్న ఎమ్. సాయి అన్న (తృతీయ) స్థానాలను సాధించినందుకు పారమిత పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావ్ అభినందించారు. ఈ సంధర్భంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విధ్యార్థులను పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి.రమణ, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయులు అభినందించారు.

## వెస్ జి ఎఫ్ జాతీయ చదరంగ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ శ్లోక యుక్తి ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



68వ ఎస్ జి ఎఫ్ యు-19 చదరంగం పోటీలో కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీకి చెందిన శ్లోక యుక్తీ ఎంపికైనట్లు జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య తెలిపారు. ఈ సందర్భంగా శ్లోక యుక్తీ తల్లిదండ్రులను గురువారం రోజున జీనియస్ చెస్ అకాడమీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. 20 నవంబర్ 2024 కొల్‌కత్తలో జరిగే జాతీయ స్థాయి చదరంగం పోటీలో తెలంగాణటీంలో ఆమె ఆడనున్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, డాక్టర్ వంశీకృష్ణ, శ్రవంతీ, కోచ్‌లు విగోలుపు అనూష్, సుజన్ కుమార్, తరుణ్ అభిరామ్ రేవిక్ అరుణ్, నితిన్ శ్రీనిజ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ పోటీలలో సెయింట్ జార్జ్-CBSE విద్యార్థుల ముందంజ

**సూర్య కొత్తపల్లి**




కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(CBSE)లో చదువుతున్నటువంటి విద్యార్థులు ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ, కరీంనగర్ వారు 14 నవంబర్ నుండి 19 నవంబర్ వరకు నిర్వహించినటు వంటి మెమొరీ గేమ్, చిత్రలేఖన, వ్యాసరచన, క్విజ్, పాటల పోటీ, రంగోలి, మెహందీ మరియు వకృత్వ పోటీలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా బుధవారం రోజున ప్రకటించిన ఫలితాలలో మీనాక్షి(9 వ తరగతి) వ్యాస రచన పోటీలలో రెండవ బహుమతి మరియు ప్రత్యూష(7 వ తరగతి) మెమొరీ గేమ్ లో రెండో బహుమతి పొందారు. ఈ అభినందన సభలో చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి విద్యార్థులను మరియు గైడ్ టీచర్లను అభినందించారు. సెయింట్ జార్జ్ విద్యార్థులు ప్రతి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది మరియు విజయదుందుబి మోగిస్తారని మరొకసారి తెలుపకనే తెలపామని వాక్యానించారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన జిల్లా ఉపాధ్యక్షుడు రావిశెట్టి చంద్రయ్య**

**- రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల ఐక్యత స్ఫూర్తిని చాటాలని పిలుపు**

**సూర్య సైదాపూర్**



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం వెంకటేశ్వర్లపల్లే గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయి శెట్టి చంద్రయ్య ముదిరాజ్ జెండా ఆవిష్కరణ చేసి సీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాయిశెట్టి చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజులు కొన్ని సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చేందుకు, 50సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు చేనేత,గీత కార్మికులకు ఇస్తున్నట్లు మత్స్యకారులకు కూడా పింఛను ఇచ్చే విధంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం దృష్టికి తీసుకుపోవాలని చంద్రయ్య కోరారు. ముదిరాజులను రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఆదుకునేందుకు మంత్రివర్యులు ప్రత్యేక చొరవ చూపించి తద్వారా ముదిరాజులకు న్యాయం చేకూర్చాలని కోరారు. మత్స్యకారులు ఐక్యత స్ఫూర్తిని చాటుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లపల్లె ముదిరాజ్ సంఘం నాయకులు రాయిశెట్టి రఘుపతి,గాజరవేణి మల్లయ్య,రాయిశెట్టి ఐలయ్య, పుట్ట చంద్రయ్య, భాషవేణి సంపత్,గాజరవేణి వెంకటస్వామి,ముదిరాజ్ సంఘసభ్యులు, యువకులు పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బహుజన్ సమాజ్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ రాజకీయ శిక్షణ తరగతులు అసెంబ్లీ అధ్యక్షులు అస్తపురం మధు ఆధ్వర్యంలో రేకుర్తి అంబేద్కర్ కమ్యూనిటి భవన్‌లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం శిక్షణ తరగతులకు బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి హాజరైన జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతం దృష్ట్యా జాతీయ అధ్యక్షురాలు బహెన్ కుమారీ మాయావతి ఆదేశాల మేరకు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోంది అందులో భాగంగా కరీంనగర్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం శిక్షణ బోధకుడిగా వ్యవహరిస్తున్నారు అని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం,జిల్లా ఇంచార్జ్ లు మంద బాలయ్య,కళ్లేపల్లి రాజేందర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్,జిల్లా కోశాధికారి ఉల్లెందుల మహేష్, అసెంబ్లీ ఇంచార్జి బడుగు నరేష్, అసెంబ్లీ అధ్యక్షులు అస్తపురం మధు, కత్తుల హేమంత్,కొత్తపల్లి మండల అధ్యక్షులు రాజేష్,చందు,దిలీప్, అనిల్, సోషల్ మీడియా ఇంచార్జి మ్యాక సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా అభ్యంతరాల పై సమావేశం

**సూర్య, హుజురాబాద్**



త్వరలో జరగబోయే పంచాయతీరాజ్ ఎన్నికల్లో ఓటరు జాబితాల పై ఉన్న అభ్యంతరాలపై రాజకీయ నాయకులతో ఈనెల 26న మండల పరిషత్ కార్యాల యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తూర్పాటి సునీత తెలిపారు. మండలంలోని వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొని తమ అభ్యంతరాలను తెలియజేయాలని ఆమె కోరారు.

# పోలీస్ శిక్షణ కళాశాల యందు పాసింగ్ ఔట్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని రాంనగర్ నందు గల పోలీస్ శిక్షణ కళాశాల యందు 1102 మంది SCTPCs(Civil & AR) శిక్షణార్థులు, శిక్షణ పొంది PASSING OUT PARADE (POP) లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమములో పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్వర్యంలో జరగగా, ముఖ్య అతిధిగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్, IPS హాజరు అయినారు. పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ S శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్టి శిక్షణ తేది:21.02.2024 రోజున ప్రారంభం అయి 21.11.2024 నాడు పూర్తి అయిందని తెలియజేసినారు. DGP (ట్రైనింగ్) అభిలాష్ బిస్త్ సూచనల మేరకు ఈ శిక్షణార్థుల, శిక్షణ స్థాయిని, కానిస్టేబుల్ స్థాయి నుండి సబ్ ఇన్స్పెక్టర్ స్థాయికి పెంచి, మారుతున్నా అవసరాలకనుగుణంగా వారిని కంప్యూటర్, సైబర్ నేరాలతో పాటు, Gender Sensitization మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల నిరోధాలతో పాటు, మేజర్ – మైనర్, స్థానిక ప్రత్యేక చట్టాలపై మరియు ఫోరెన్సిక్ మెడిసిన్ & సైన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్, అలాగే స్క్వాడ్ డ్రిల్, ఫిజికల్ ట్రైనింగ్, లాఠీ, వెపన్ డ్రిల్, Field craft మొదలగు ట్రైనింగ్ తో పాటు వ్యక్తిగత రక్షణ కొరకు తైక్వాండో, కరాటే , క్రావ్ మేఘా లాంటి వాటితో అనుభవజ్ఞులైన DSSP, Inspectors, Sub-Inspectors సిబ్బంది, గెస్ట్ ఫ్యాకల్టీ లను ఏర్పాటు చేసి Indoor , Outdoor లలో శిక్షణ ఇచ్చినట్లు తెలియ చేసినారు.ముఖ్య అతిది రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. శిక్షణార్థులు సాంకేతికతను మెరుగు పరుచుకొని చట్టాలపై అవగాహనా పెంచుకుంటూ మానసికంగా, శారీరకంగా సన్నద్ధం కావాలి అని, అలాగే ఉద్యోగంలో క్రమశిక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడుతూ వారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులు, మహిళలు, పిల్లలు, వృద్దుల పట్ల నిస్వార్థంగా నిజాయితీతో సేవ చేసినపుడే పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం పెరుగుతుంది అని పేర్కొన్నారు. శిక్షణార్థులను ఉద్దేశించి 'మీరు చేసే ప్రతి చర్య కూడా డిపార్ట్మెంట్ యొక్క గౌరవ ప్రతిష్టలు పెంచేవిగా ఉండాలి, మీరు వృత్తి పరంగా, నడవడిక పరంగా ఇతరులకు ఆదర్శంగా నిలవాలి" అని ప్రసంగించారు.అలాగే నక్సల్స్ సమస్య, తీవ్రవాదం, CYBER CRIME మాదకద్రవ్యాల రవాణా సమస్యలను ఎదుర్కొని పోలీసు ప్రతిష్టను ఇంకా పెంచాలని తెలియ చేసినారు.భగవంతుడు ప్రజలను రక్షించడానికి ప్రతిసారి భూమి మీదకు రాలేదు కాబట్టి భగవంతుడి ప్రతిరూపాలుగా, భూమి మీద డాక్టర్స్ ను, పోలీసులను సృష్టించాడు. కాబట్టి మనము ప్రజలందరికి న్యాయం అందేటట్లు చూడాలని అన్నారు.ప్రతి మత గ్రంథాలలో మంచి ఉంది. చెడు ఉంది సృష్టిలో ఎల్లప్పుడు చెడు మీద మంచి గెలుస్తుంది. కాబట్టి మీరు చెడు ఎక్కడ ఉన్న దానిని అణచి వేసే దిశగా శిక్షణార్థులు అడుగువేయాలని ఆశించారు. శిక్షణ పొందిన 1102 మంది SCTPCs(Civil & AR) శిక్షణార్థులకు భవిష్యత్తులో మంచి ఆరోగ్యం మరియు అంకిత భావంతో, ఇంకా ఉన్నత స్థితికి ఎదగాలని ఆశించినారు.అలాగే, వీరికి శిక్షణ ఇచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ S. శ్రీనివాస్ కు, ఇండోర్, అవుట్ డోర్ సిబ్బందిని అభినందించి, వారికి జ్ఞాపికలు అందజేసినారు.శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన శిక్షణార్థులకు బహుమతులు ప్రదానం చేసినారు



# మెడికల్ కళాశాలలో డైట్ నిర్వాహకుని ఇష్టారాజ్యం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల కలెక్టరేట్ కు కూతవేటు దూరంలోనే దర్జాగా సబ్సిడీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారు. నిత్యం జిల్లా స్థాయి అధికారులు కార్యాలయాలకు వచ్చి పోతుండే ఈ ప్రాంతంలో యదేచ్ఛగా సబ్సిడీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న పట్టించుకునే నాధులు కరువయ్యారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో డైట్ నిర్వహకుడు ఇష్టారాజ్యంగా వ్యవహరించి సబ్సిడీ సిలిండర్లను వినియోగిస్తూ వంటలు చేపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వంటలు వండడం కోసం కమర్షియల్ సిలిండర్ వాడవలసి ఉండగా సబ్సిడీ సిలిండర్ వాడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడు. వండిన ఆహార పదార్థాలు ఆటోలో మూడు హాస్టళ్లకు సరఫరా చేస్తుంటే మార్గ మధ్యలో ఆహార పదార్థాలపై దుమ్ము ధూళి సోకి ఆహారం కలుషితమైతే విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంటుందని తెలిసినా కాసులు మిగుల్చుకోవడమే ధ్యేయంగా డైట్ నిర్వహకుడు పనిచేస్తున్నాడని విమర్శలు వెల్లువెత్తున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో విద్యార్థులకు వంట చేయుటకు మల్యాలకు చెందిన అమ్మమ్మ మెస్ యజమానికి డైట్ కమిటీ





ఆమోదించిందని 2022 నవంబర్ 15న బాధ్యతలు అప్పగించా రు. ఒక్కో విద్యార్థి వద్ద రూపాయలు 100 తీసుకుని ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇందుకుగాను మెడికల్ కళాశాల గర్ల్స్ హాస్టల్లో కిచెన్ కేటాయించారు. అయితే మెడికల్ కళాశాల పూర్తిస్థాయిలో నిర్మించక పోవడం వల్ల బాయ్స్ కు, గర్ల్స్ కు వేర్వేరు చోట్ల ప్రైవేటు భవనాల్లో హాస్టల్ ఏర్పాటు చేశారు. కళాశాల విద్యార్థులకు డైట్ అందించే అగ్రిమెంట్ పొందిన నిర్వాహకుడు కూడా ఆయా హాస్టల్లో వేర్వేరుగా కిచెన్లు ఏర్పాటు చేసుకొని అక్కడే ఉండి వంట చేపించి వడ్డించాలి. కాగా సదరు నిర్వాహకుడు మాత్రం ఒకే చోట వండి మూడు హాస్టళ్లకు ఆటోలో సప్లై చేస్తున్నాడు. ఇలా సప్లై చేస్తుండగా ఆహార పదార్థాలపై దుమ్ము ధూళి సోకి విద్యార్థులు రోగాల బారిన పడితే బాధ్యులు ఎవరని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉండగా వీరందరికీ ఒకే చోట వంట చేపించి బయటికి సప్లై చేస్తున్నాడు. ఇలా వంట చేయడం కోసం కమర్షియల్ సిలిండర్లు వాడవలసి ఉండగా డొమెస్టిక్ (సబ్సిడీ) సిలిండర్లు వినియోగిస్తున్నాడు.

**నర్సింగ్ కళాశాలలో డైట్ బాధ్యతలు కూడా వీరికే**

మెడికల్ కళాశాల సమీపంలోనే నర్సింగ్ కళాశాల ఉండగా ఇందులో వందమంది విద్యార్థులు ఉంటారు. వీరు కూడా డైట్ నిర్వాహకునిగా అమ్మమ్మ మెస్ యజమానికి బాధ్యతలు అప్పగించారు. అయితే ఈ రెండు కళాశాలలకు ఒకే మెస్ యజమానికి బాధ్యతలు అప్పగించడం వెనుక ఆంతర్యం ఏమిటో అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ డైట్ నిర్వాహకుడు నర్సింగ్ కళాశాల విద్యార్థులకు వంటలు వండడం కోసం మెడికల్ కళాశాల కిచెన్ వినియోగిస్తున్నా మెడికల్ కళాశాల బాధ్యులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**డైట్ కమిటీ ఒప్పందం కన్నా అదనంగా వసూళ్లు**

మెడికల్ కళాశాలలో ఒక్కో విద్యార్థి నుండి రూపాయలు 100 చొప్పున నెలకు 3000 తీసుకోవాల్సి ఉండగా రూపాయలు 500 అదనంగా వసూలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించడం గమనార్హం. ఒక్కో విద్యార్థి నుండి 500 ఎక్కువ తీసుకుంటే ఒక నెలకు రూపాయలు 2,25,000 అదనపు "లాభాలు" గడిస్తున్నాడు. నర్సింగ్ కళాశాలలో గత సంవత్సరం మార్చి నెల వరకు డైట్ బాధ్యతలు చూసినవారు ఒక్క విద్యార్థి నుండి రూ. 2000 మాత్రమే తీసుకోగా ప్రస్తుత వ్యక్తి రూ 3500 తీసుకోవడం శోచనీయం. ఈ రెండు కళాశాలల్లో చదివే విద్యార్థులు స్థానికులు కాకపోవడంతో ఆహారం నాణ్యతగా లేకున్నా, ఇతర ఏ సమస్యలు ఉన్న ఫిర్యాదు చేసే పరిస్థితి లేకపోవడం వల్ల సదరు డైట్ నిర్వాహకుడి ఆటలు చెల్లుబాటు అవుతున్నాయని విమర్శలు వినిపిస్తు న్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలో డైట్ నిర్వాహకుని ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, అలాగే వాణిజ్య అవసరాలకు సబ్సిడీ సిలిండర్లు వాడుతున్న డైట్ నిర్వాహకునిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# మహాత్మానగర్‌లో పట్టపగలే దొంగతనం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని ముసిపట్ల నాగరాజు ఇంట్లో గురువారం ఉదయం 11:30 కు దొంగతనం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం ముసిపట్ల నాగరాజు ఎస్ ఆర్ ఎస్ పి లో ఉద్యోగం చేస్తుండగా విధులకు హాజరు కాగా గృహిణి సంధ్య సొంత పనుల నిమిత్తం కరీంనగర్ వెళ్లగా రెండు న్నర ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చి లోపలికి వెళ్లి చూడగా బీరువా పగలగొట్టి బట్టలు చిందర వందరంగా పడి వున్నాయి. బట్టలను చూసి దొంగలు పడ్డారని గమనించిన ఆమె స్థానికులకు తెలిపింది.వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బ్లు కోట్ సిబ్బంది సురేష్, మల్లికార్జున్ వచ్చి కేసు నమోదు చేసుకొని ఫింగర్ ప్రింట్ అధికారులకు సమాచారం అందించారు.లక్ష రూపాయల చోరీ జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# 50 పడకల భవన నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**-టీ.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ చేసిన కలెక్టర్**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వద్ద మరో 50 పడకల భవన నిర్మాణానికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతి , టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోదావరిఖని జనరల్ ఆసుపత్రి, మంథని, పెద్దపల్లి, నంది మేడారం పరిధిలో జరుగుతున్న ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల స్థితిగతుల పై సమీక్షించిన కలెక్టర్ వేగవంతంగా వాటిని పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. అనంతరం పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి ను తనిఖీ చేసిన కలెక్టర్ స్థలం అందుబాటులో ఉన్నందున మరో 50 పడకల భవన నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి ..ఎస్ ఇ దేవేందర్, డీఈ రవీందర్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ ఉరి వేసుకొని వృద్ధుడు మృతి

**సూర్య కోనరావుపేట**



అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నిమ్మపల్లి గ్రామానికి చెందిన మానుపాటి చంద్రయ్య(67) గత కొంతకాలంగా కిడ్నీ,లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు పలు హాస్పిటల్లో చికిత్స చేయించిన నయం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.చంద్రయ్య ఏడాది క్రితం ఇలాగే ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా కుటుంబ సభ్యులు గమనించి కాపాడారు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు. మృతుని భార్య మానుపాటి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మి, కొడుకులు రాజు, శేఖర్, కూతురు రాజమణి లు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న సంకల్పంతో టోల్ ఫ్రీ నంబర్ 1912

### - కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న సంకల్పంతో టోల్ ఫ్రీ నంబర్ 1912 అన్ని ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రిస్తున్నామని కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు తెలిపారు .ఆయన మాట్లాడుతూ మరింత చేరువలో 1912 టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని వ్యక్తం చేశారు. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఈ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు. విద్యుత్ సమస్యల అన్నింటికీ పరిష్కారం 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు . కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ నంబర్ సేవలు నిర్వహించబడుతున్నాయని అన్నారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు . ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన , బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న , ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు , క్యాటగిరి మార్పు , లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ఇందులో భాగంగా విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలుపుతారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. . 1912 పై వచ్చిన



ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు . సమీక్షా చేయడం వలన త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయాని వివరించారు . వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు . వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు . అలాగే రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యహరించాలని ఎట్టి పరిస్థితి లో కూడా విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని తెలుపుతున్నామని అన్నారు . విద్యుత్ అధికారుల దృష్టి కి తప్పనిసరిగా విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు .

# ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొట్టకు

### - అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడు లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి పనులు చేపడుతుంటే ట్విట్టర్ టిల్లు అమాయక ప్రజలను రెచ్చగొడుతూ కుట్ర పన్నుతూ వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకు లాగచర్లకు వెళ్లిన కలెక్టర్, ప్రభుత్వ అధికారులపై కిరాయి, మూకలు రౌడీలు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని పేర్కొన్నారు. రైతుల అభిప్రాయం తెలుసుకునేందుకే వెళితే అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైంది కాదన్నారు. ఇలాంటి ఘటనలు ఆఫ్రికాలోని బనానా రిపబ్లిక్ లాలో కూడా చోటు చేసుకోవని తెలిపారు. గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఇక్కడి యువతకు ఉద్యోగ కల్పన చేయవద్దా. పరిశ్రమలు నెలకొల్ప వద్దా.. అభివృద్ధి పనులు చేయకూడదా.. అని కేటీఆర్ ను ప్రశ్నించారు. అభివృద్ధిని అడ్డుకుంటూ బందిపోట్ల లాగా అమాయక ప్రజలను రెచ్చగొట్టడం ఏంటి అని ప్రశ్నించారు. వాళ్లు మావాళ్లే అయితే ఏంటి అరెస్టు చేసుకోండి.. మేము చార్లెస్ సోభ్రాజ్ లాగా ఫేమస్ అయిపోతామని విర్రవీగుతున్నారని మండిపడ్డారు. తమకు మహాత్మా గాంధీ కి వచ్చిన సింపతి వస్తదని గల్లా ఎగరేస్తున్నా రని పేర్కొన్నారు. వీధి రౌడీ వేషాలేస్తూ అభివృద్ధి కంటకులు, ఇలాంటి చీడపురుగులను కూకటివేళ్లతో పీకేయాలని ప్రజలే ప్రభుత్వాన్ని కోరుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులపై అత్యంత దుర్మార్గంగా దాడి చేయడం సరైనది కాదని, ఇలాంటి విష సంస్కృతిని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ప్రోత్సహించవద్దని హితవు పలికారు. ఇది మంచి పద్ధతి కాదని, ఇలాగే చేస్తూ ఉంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### - ఏరియా ఆసుపత్రి తనిఖీ - డిఎం, హెచ్ఓ డాక్టర్ వెంకట రమణ

**సూర్య, హుజురాబాద్:**

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు ఎవరైనా విధులను నిర్లక్ష్యం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు, చిన్నపిల్లల పరిరక్షణ కేంద్రమును, లేబర్ రూమ్ ను, గర్భిణీ స్త్రీల కు అందించే సేవలను, కిడ్నీ డయాలసిస్ కేంద్రాన్ని తనిఖీ చేసి రోగులకు అందుతున్న వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రసూతి వార్డు ఎదుట ఉన్న రోగుల అటెండెంట్ లను ఆసుపత్రుల్లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు భోజన సౌకర్యం, నాణ్యత గురించి సంబంధిత బాధ్యురాలని అడిగి తెలుసుకున్నారు. ఇంతే కాకుండా ఐసిటిసి కేంద్రంలో ఎయిడ్స్ వ్యాధి పాజిటివ్ నెగిటివ్ ల గురించి కౌన్సిలర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఒక్కొక్క ఆసుపత్రి పనితీరును తెలుసుకోవడానికి తనిఖీలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హుజురాబాద్ ఆసుపత్రిలో జరుగుతున్న పలు అంశాలపై ఆయన్ని ప్రశ్నించగా.... విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వారిపై తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు సరైన సౌకర్యాలు, వైద్య సేవలు అందించడానికి అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడడం వల్ల కలిగే అనర్థాలను వైద్య సిబ్బంది ప్రజలకు వివరిస్తారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని వైద్యాధికారులు ప్రయత్నించాలని అన్నారు. మరొకసారి ఆసుపత్రి తనిఖీకి వస్తానని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ సుధాకర్ రావు, పలువురు వైద్యులు, స్టాఫ్ నర్సులు, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, కౌన్సిలర్ సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.





# ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి సారించండి

### - ఎన్ ఫోర్స్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కరీంనగర్ డివిజన్ ఎక్సైజ్ అధికారులతో ఎన్ ఫోర్స్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి సమీక్షా ఎక్సైజ్, ఎన్ ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ యంత్రాంగం ప్రత్యేకంగా ఎక్సైజ్ క్రైమ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అదేశించారు. గురువారం కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ కార్యాలయంలో ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరిండెట్ల పరిధిలో జరుగుతున్న పని తీరుపై సమీక్షించారు. ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణ, అమ్మకాలపై పై ప్రత్యేకంగా నిఘా పెట్టాలన్నారు. వీటితోపాటు పోలీస్ స్టేషన్లలో వివిధ కేసుల్లో పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్‌ను డిస్పోజల్ అధికారి అనుమతితో కాల్చివేయాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం రాకుండ చర్యలు పేట్టాలన్నారు. స్టేషన్లలో చార్జిషీట్ వేయని కేసుల్లో వెంటనే చార్జిషీట్స్ వేయాలని కేసుల్లో శిక్షలు పడేవిధాంగా చర్యలు చేపడితే ఎక్సైజ్ క్రైమ్ చేయాలంటే నేరస్థులు భయపడు తారని అన్నారు. మద్యం ఎంఆర్‌పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరిపే విషయంపై కూడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్సైజ్ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తూ మంచి ఫలితాలను రాబాట్టాలన్నారు. ఈ ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో కరీంనగర్ డిప్యూటి కమిషనర్ టి.డెవిడ్ రవికాంత్, అసిస్టేంట్ కమిషనర్ కె.వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్లు పి.శ్రీనివాసరావు, ఏ.సత్యనారాయణ, ఎస్.పంచాక్షరీ, ఆర్. మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

# ఆదరిస్తే శాసన మండలిలో గళం విప్పుతా.

### - ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు

**సూర్య చిగురుమామిడి**



హుస్నాబాద్ భార్గవపురం నియోజకవర్గం ఆశావాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పెడిశెట్టి రాజు చిగురుమామిడి మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పట్టభద్రుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, ఏ రాత్రి ఫోన్ చేసిన ఫోన్ ఎత్తే అలవాటు తనకు ఉందని 24/7 ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటానని మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ( బీ. ఆర్. ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు అన్నారు. గురువారం చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార సంస్థల్లో బీ ఆర్ ఎస్ ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి గా విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని చిగురుమామిడి, చిన్న ముల్కనూర్ లో పలువురిని వ్యక్తిగతంగా కలిసి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పట్టభద్రులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఇందిరానగర్ గ్రామస్తులు

**సూర్య జగిత్యాల**

బీర్పూర్ మండలం నరసింహులపల్లి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఇందిరా నగర్ ను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కృషి తో రాష్టం లోనే తొలి ఎస్సి గ్రామపంచాయతీ ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో గురువారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరగా,గ్రామ పంచాయతీ కి స్థలం గుర్తించాలని అవసరమైన నిదులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తాం అన్నారు. దళిత బిడ్డలు ఆత్మ గౌరవం తో పరి పాలన చేసుకోవడం కోసమే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నూతన గ్రామ పంచాయతీ మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డా.పూదూరు ప్రభాకర్,నారపక సుదర్శన్,పూదూరు రమేష్,నరపక రమేష్,పూదూరు శేఖర్,మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దూమల రాజ్ కుమార్,గ్రామ ప్రజలుపాల్గొన్నారు.



# గ్రామాల్లో కార్యదర్శులు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలి.

**- రోజువారి పరిశుభ్రత రిపోర్ట్ ఆన్లైన్ చేయాలి. - ఈనెల 22 వరకు సామాజిక కుల గణన సర్వే పూర్తి చేయాలి.**

**- పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జిల్లాలోని పంచాయితీ కార్యదర్శులు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోజువారి పరిశుభ్రత రిపోర్ట్ ఆన్లైన్ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల డిపిఓ వీర బుచ్చయ్య మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే ఈనెల 22 శుక్రవారం లోపు పూర్తి చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. శుక్రవారం లోపు పూర్తి చేసి తప్పులు జరిగినట్లయితే ఎనిమినేటర్ ద్వారా సరిచేయాలని, మిగిలిన ఇంటి సర్వేలను పూర్తి చేయడం కోసం గ్రామాల్లో దండోరా నిర్వహించి పంచాయతీ కార్యదర్శి లు పూర్తి చేయాలన్నారు. సూపర్వైజర్లు ప్రతీ గ్రామంలో డోర్ లాక్ చేసి ఉన్న వారి వివరాలు ఎంపీడీవో కార్యాలయంలో రిపోర్ట్ చేసి వారి సమాచారాన్ని ఫోన్ ద్వారా సేకరించి పూర్తి చేయాలన్నారు. సుమారు జిల్లాలో రెండు లక్షల 70 వేల కుటుంబాల సర్వే జరుగుతుందన్నారు. 2019 పంచాయతీ యాక్ట్ చట్టం ప్రకారం గ్రామాల్లో రెగ్యులర్ సానిటేషన్ నిర్వహించాలని, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేసి కాంపోస్టు షెడ్డుకు



తరలించి వర్మీ కంపోస్ట్ తయారు చేసి అవసరమైన వారికి కిలో రూ 20 చొప్పున విక్రయించి ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో వివిధ పన్నుల రూపంలో రూ 7 కోట్ల 23 లక్షలు జమ అవుతాయని అందులో ఇప్పటివరకు రూ 3 కోట్ల రూపాయలు వసూలు అయ్యాయని మిగతా రూ 4 కోట్ల 23 లక్షలను డిసెంబర్ లాస్ట్ వరకు 70% వసూలు చేయాలని పూర్తి 100% జనవరి 15 వరకు తప్పనిసరి వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శ్రీరాంపూర్ మండలంలో పన్నుల రూపేనా రూ 58 లక్షలు వసూలు కావలసి ఉండగా ఇప్పటివరకు 22 లక్షలు మాత్రమే వసూలు అయ్యాయని, మిగతా 36 లక్షలు వసూలు కావలసి ఉందన్నారు. జిల్లాలో వ్యాపార, వాణిజ్య దుకాణదారుల లైసెన్సులు 1435 ఉండగా ఇప్పటివరకు 912 మంది లైసెన్స్ దారులు రెన్యువల్ చేసుకున్నారని, మిగతా 451 మంది దుకాణదారులు ఆన్లైన్లో రెన్యువల్ చేసుకునే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభ నిర్వహించి ప్రజలకు కావలసిన వసతుల కల్పనపై చర్చించాలన్నారు. ప్రతి శనివారము అన్ని గ్రామాల్లో ప్లాస్టిక్ ఏరువేత కార్యక్రమాన్ని తప్పనిసరి నిర్వహించాలన్నారు. మంచినీటి లీకేజీలను 24 గంటల్లోపు సరి చేయాలన్నారు. ఏరివేసిన ప్లాస్టిక్ ను ఏజెన్సీ ద్వారా విక్రయించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి పరిసరాలు పరిశుభ్రత విజిబుల్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా శానిటేషన్ ప్రణాళిక కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. కార్యదర్శులు ఉదయం 8 నుండి 9 గంటల వరకు మొబైల్ ద్వారా (డి ఎస్ ఆర్) రోజువారి పరిశుభ్రత రిపోర్టు ఆన్లైన్ తప్పనిసరి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ల ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత పై అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని, లేనియెడల తగు చర్యలు తీసుకోబడతాయి అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ సుదాటి గోవర్ధన్, తదితరులున్నారు.

# వివేకానంద విద్యానికేతన్‌లో బుక్ ఫెయిర్ మహోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్ వారిచే బుక్ ఫెయిర్ ప్రదర్శన ఏర్పాటు చేయనైనది. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కి పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రదర్శనను ప్రారంభించిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు నిజమైన మిత్రులని,



ప్రతి ఒక్కరు పుస్తక పఠనాభిలాషను పెంచుకోవాలని , ఉన్నత జ్ఞానవంతులుగా ఎదగడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, వారి బాల్యం నుండి ఇప్పటివరకు వారి జీవితానుభవాలను , పఠనాసక్తిని గురించి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. అనంతరం వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ జీవితంలో మనిషిని ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరే మనీషిలా పుస్తకాలు మారుస్తాయని , జీవితంలో ఒక వ్యక్తి ఉన్నతంగా ఎదిగేందుకు మంచి సాంగత్యం ,మంచి సాహిత్యం దోహదపడతాయని , ప్రపంచ స్థాయికి చేరిన ఎందరో మహనీయులు పుస్తక ప్రియులేనని, చిన్నారులందరూ పుస్తక పఠనాభిలాషను



రోజువారి కార్యక్రమంలో భాగం చేసుకోవాలని ,అలాగే చిన్నారులకు పాఠశాలలో చక్కని వసతులతో కూడిన లైబ్రరీలో వందల పుస్తకాలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి ,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏ వో తుంగాని సంపత్,ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కాలేదని సీఎం అనడం హాస్యాస్పదం..

**- సీఎం చేసిన శంకుస్థాపనలు బీఆర్ఎస్ హయాంలోనివే.. - వేములవాడ బీఆరెస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు..**

**సూర్య - వేములవాడ**

వేములవాడ ప్రాంత ప్రజలు ఆశించిన స్థాయిలో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగలేదని బారాస వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ లోని ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడం కొడంగల్ విషయాన్ని మాట్లాడడం తప్ప వేములవాడ ప్రాంత అవసరాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడలేదన్నారు. గత తొమ్మిదిన్నర కాలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతం అభివృద్ధి కాలేదని చెప్పడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన శంకుస్థాపన చేసిన వాటిలో బీఆర్ఎస్ హయాంలోనివే అన్నారు. ప్రాంతంలో రాష్ట్రానికి గుండెకాయ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయలేదన్నారు. 2014లో బారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే



ప్రాజెక్టును పూర్తి చేసిందన్నారు. ప్యాకేజీ 9 పడవపడి ఉందని ముఖ్యమంత్రి స్థాయిలో మాట్లాడడం తగదన్నారు. చేతకాని అసమర్ధత వలన ఏడాది కాలంలో ఎలాంటి పనులు చేయలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్ష నాయకులు తిట్టడానికి సమయం వెచ్చించారని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 32 కోట్లు వెచ్చించి స్థలాన్ని సేకరించినట్లు చెప్పారు. 70 కోట్లతో కట్ట నిర్మించి నట్లు చెప్పారు. గురు చెరువులో ఎల్లప్పుడు నీరు ఉండాలని మధ్యమానెల నుంచి పైప్లైన్ ద్వారా నింపడంతో పాటు ఆలయ ధర్మంగుండంలో నీళ్లను నింపడంతో పాటు ఆలయగదుల నీళ్ల సౌకర్యం కోసం ఐదు కోట్లు వెచ్చించి నీటిని నింపేందుకు పనులు చేపట్టినట్లు చెప్పారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సౌకర్యం కోసం 39న్నర గంటల భూమిని సేకరించినట్లు చెప్పారు ఇది ఆలయ అభివృద్ధిలో భాగం కాదని ప్రశ్నించారు ఆలయ అభివృద్ధి కోసం 150 కోట్లు వెచ్చించినట్లు తొమ్మిదినర యేండ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం 4500 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మునిసిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, మాజీ జెడ్పీ చైర్మన్ అరుణ, తీగల రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పొలాస నరేందర్, కౌన్సిలర్లు నిమ్మచెట్టి విజయ్ నరాల శేఖర్ , మారం కుమార్,సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, నరాల దేవేందర్, కందుల క్రాంతి కుమార్, ఈర్లపల్లి రాజు తోపాటు తదితరులు ఉన్నారు.

# త్వరిత గతిన వరి ధాన్యం తూకాలు పూర్తి చేయాలి

**- వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలి- అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కొనుగోలు కేంద్రాల్లో రైతుల వరి ధాన్యాన్ని త్వరితగతిన తూకాలు వేయాలని, తూకం చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాబ్ లో నమోదు చేసి రైతులకు ధాన్యం డబ్బులు ఆలస్యం కాకుండా వచ్చే విధంగా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ ముందుగా తాహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రిజిస్టర్ లను పరిశీలించారు. కార్యాలయానికి విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ ను తాహసిల్దార్ ఎండి వకీల్ తోపాటు అధికారులు శాలువాతో సత్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని జగత్ మునీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ధాన్యం తూకాలు వేస్తున్న హమాలి కార్మికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తూకం వేసిన వెంటనే ట్యాబ్ లో వివరాలు నమోదు చేయాలని రైతులకు దాన్యం డబ్బులు ఆలస్యం కాకుండా వచ్చే విధంగా చూడాలన్నారు. సన్న రకం వరి ధాన్యం బోనస్ డబ్బులు ఆలస్యం కాకుండా జమ అవుతాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. వరి ధాన్యం కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రపరచి తీసుకురావాలని, ప్రభుత్వ మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారి రాజేందర్, తహసిల్దార్ ఎండి వకీల్, ఏవో నాగార్జున, డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్ఐలు బండ రాజేందర్, అజీమ్, ఏ ఈ ఓ సిహెచ్ రమేష్, సీఈఓ కొల్లేటి శ్రీనివాస్, సిబ్బంది తదితరులున్నారు.

# ఊషన్నపల్లి పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ముస్కు శ్రీనివాస్ బ్యాంకు ఉద్యోగి 3 ఫ్యాన్లను అందజేశారు. గురువారం ఆయన ముస్కు సతీష్, ముస్కు మధుకర్, ముస్కు తిరుపతిలతో కలిసి పాఠశాలకు విచ్చేసి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. పాఠశాలకు ఫ్యాన్లు అవసరం ఉన్నాయని స్థానికులు ముస్కు సతీష్ ముస్కు మధుకర్లకు ప్రధానోపాధ్యాయులు తెలియజేయడంతో స్పందించిన వారు తమ దగ్గర బంధువైన ముస్కు శ్రీనివాస్ ద్వారా ఈ ఫ్యాన్లు ఇప్పించారు. పాఠశాలకు ఫ్యాన్లు అందజేసిన దాత శ్రీనివాస్ అందుకు సహకరించిన సతీష్, మధుకర్ ల కు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి గ్రామస్తులు, దాతలు పలువురు ఆర్థికంగా, వస్తురూపెనా సహాయం చేయాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం తోటే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దాత ముస్కు శ్రీనివాస్, సతీష్, మధుకర్, తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, పలువురు పాల్గొన్నారు.

# సామాజిక సేవలతో ముందున్న వికాస తరంగిణి

**సూర్య - సుల్తానాబాద్**



వికాస తరంగిణి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణ సేవలు నిర్వహిస్తూ సమాజంలో కిలక పాత్ర పోషిస్తుందని సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమరవెల్లి భాస్కర్ అన్నారు..శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనములతో సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణామృతప్రాసన ఔషధ గుళికల మందు పంపిణి చేసారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ప్రతినెల పుష్యమీ నక్షత్రం రోజున జీరో నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు స్వర్ణామృత ప్రాసన ఔషధ గుళికల పంపిణీ కొనసాగుతున్నదని, ఈ గుళికల వల్ల జ్ఞాపకశక్తి, రోగ నిరోధక శక్తి, మేధాశక్తి పెంపొందించబడునన్నారు. ఈ మందు హైదరాబాదు మచింతల్ లో ఉన్న జీయర్ ఆయుర్వేదిక్ యునివర్సిటీ ఆసుపత్రి నందు తయారు చేయబడినదని వివారించారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొనగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, పొదిళ్ల రమేష్, గొట్టం రమేష్, గసిగంటి రవీందర్, ప్రసాద్, జూపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిలు తప్పుడు వైద్యం చేస్తే కఠిన చర్యలు

## - జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్

**సూర్య జగిత్యాల**



గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనిఆర్ఎంపీలు తప్పుడు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జగిత్యాల జిల్లా స్థాయి ఆర్ఎంపి పిఎంపీలకు గురువారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పుడు వైద్యం, అబార్షన్లు, ప్రసవాలు, కొన్ని రకాల సర్జరీలు చేస్తూ కొందరు ఆర్ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. అంతేగాకుండా విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్ మందులను రోగులకు ఇస్తున్నారని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం ప్రథమ చికిత్స చేసే ఆర్ఎంపీలు తమ పేరు ముందు డాక్టర్ అని పెట్టుకోకూడదని ఆదేశించారు. ఆర్ఎంపీలు స్థాయికి మించి వైద్యం చేస్తున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఆర్ఎంపీలు తమ చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డులపై ఫస్ట్ అయిడ్ సెంటర్ లేదా ప్రథమ చికిత్స కేంద్రం అని మాత్రమే ప్రదర్శించాలని, క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హెూం,మెడికల్ సెంటర్ లేదా మరే ఇతర పేర్లతో సూచిక బోర్డులను ప్రదర్శించరాదని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స చేసే వ్యక్తులు సర్కారు సూచనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్సిడి టీవీ కేసెస్ గుర్తించడంలో కూడా మీ వంతు సహకారం ఉండాలన్నారు.

**- ఆర్ఎంపీలకు సూచనలు**

- ఆర్ఎంపీలు స్వయంగా రోగ నిర్ధారణ చేసి మందులు ఇవ్వడం లేదా ఇంజెక్షన్లు చేయడం వంటివి చేయరాదు.
- రోగులకు వైద్య మందుల చీటీని (ప్రిస్క్రిప్షన్) రాయకూడదు.
- రోగులకు సెలైన్ బాటిల్స్ ఎక్కించరాదు.
- ఇన్-పేషెంట్ వైద్యం చేయకూడదు, ల్యాబ్లను నిర్వహించరాదు.

అబార్షన్లు, కాన్పుల వంటి హైరిస్క్ చికిత్సలు చేయరాదు. డాక్టర్ మాదిరిగానే చాలామంది నకిలీ డాక్టర్లు మానసిక ఔషధాల ప్రిస్క్రిప్షన్లోనూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తున్నారని తేలింది. అటువంటి వారిని ఉపేక్షించేది లేదని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్, డాక్టర్ పి అర్చన, డాక్టర్ జైపాల్ రెడ్డి, పాల్గొన్నారు. తదనంతరం జిల్లా ఆర్ఎంపీ పి.ఎం.పి అసోసియేషన్ నూతనంగా నియమింపబడిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఏ రాజేశం, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ భూమేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.



## ప్రధాన మంత్రి రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య, రాయికల్**





ప్రధాన మంత్రి రోడ్డు నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సూచించారు. రాయికల్ మండలలోని ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద నిదులతో మంజురై నిర్మాణ దశలో ఉన్న పలు అభివృద్ధి పనులైట్కన బ్రిడ్జి,డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. రాయికల్ మండల లోని మహితపూర్ గ్రామంలో ఎంపీ నిధుల ద్వారా 25 లక్షల మంజూరైన సీసీ రోడ్డు డ్రైనేజీ పూర్తి చేసిన పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే మహితాపూర్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం 20 లక్షల నిధుల ద్వారా చేపడుతున్న అంగన్ వాడి సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం ఇటిక్యాల గ్రామం నుండి భూపతిపూర్ ఎక్స్ రోడ్, మూటపల్లి,ఇటిక్యాల మీదుగా వెళుతున్న రోడ్డు, మార్గమధ్యంలో 9 కోట్ల వ్యయంతో నిర్మాణం అవుతున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో బ్రిడ్జి పనులను పూర్తి చేసి,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారు లకు ఆదేశించారు.ఈ కార్యక్రమములో ఆర్డీవో మధు సుధన్,ఈ ఈ అబ్దుల్ రెహమాన్, ఏ.ఈ.ప్రసాద్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న ప్రజా పాలన కళా యాత్ర

**- రెండు బృందాలుగా ఏర్పడి కార్యక్రమాల నిర్వహణ**

**- ప్రతి బృందం రోజుకు 3 గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ప్రజా పాలన కళా యాత్ర జోరుగా సాగుతుంది.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నవంబర్ 19 నుంచి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజు 3 గ్రామాలలో పర్యటిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ యువతకు ఉపాధి అవకాశాలు, స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇందిరా మహిళా శక్తి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 500 రూపాయల బోనస్ వంటి వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలను కవర్ చేసేలా జిల్లాలో ఉన్న 20 తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులను రెండు బృందాలుగా విభజించి ప్రతి బృందం రోజుకు మూడు ప్రాంతాల్లో కళా ప్రదర్శనలు చేసేలా కార్యాచరణ రూపొందించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 19న ప్రారంభమైన ప్రజాపాలన కళా యాత్ర కార్యక్రమం డిసెంబర్ 7 వరకు జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు ఎలిగేడు,రామగిరి మండలాల్లో ప్రజా పాలన కళా యాత్ర పూర్తి చేసుకుని, ప్రస్తుతం జూలపల్లి, కమాన్ పూర్ మండలాలో జరుగుతుంది.

## నాచుపల్లి జేఎన్టీయు కాలేజీ లో విద్యార్థి మిస్సింగ్

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రిన్సిపల్ ప్రభాకర్**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూలో మెకానికల్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి హితేష్ మిస్సింగ్ అయినట్లు గురువారం కాలేజీ ప్రిన్సిపాల్ ప్రభాకర్ కొడిమ్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 19న సాయంత్రం ఐదు గంటల ప్రాంతం నుండి హితేష్ కనిపించడంలేదని హాస్టల్ గదికి రాకపోవడంతో కేర్ టేకర్గా విధులు నిర్వహిస్తున్న యుగేందర్ ద్వారా తెలుసుకున్న ప్రిన్సిపల్ అతని తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఇంటికి కూడా రాకపోవడంతో బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా హాస్టల్ ఫీజు కట్టడానికి తల్లిదండ్రులు పంపించిన డబ్బుతో బెట్టింగ్లకు పాల్పడి డబ్బులు పోగొట్టుకున్నాడని ఈ క్రమంలో మిస్సింగ్ అయినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. మిస్సింగ్ అయిన విద్యార్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినట్లుగా విద్యార్థులు తెలిపారు.

## బాధితునికి బొగ శ్రావణి పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల్ కొల్వాయి గ్రామానికి చెందిన సల్ల గంగమల్లు ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోగా వారిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి గురువారం పరామర్శించారు. వెంట బీర్పూర్ మండల అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, పాత రమేష్,ఘర్షకుర్తి రమేష్,ఓగుల అజయ్, కందుకూరి లక్ష్మణ్, జక్కుల నాగరాజు, ఆసతి రాజు, పొన్నం లక్ష్మణ్ తదితరులు వున్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విస్డం విద్యార్థులు

**సూర్య, రాయికల్**



జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్ పెల్లి మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విస్డం హై స్కూల్ రాయికల్కి చెందిన విద్యార్థులు 50 మీ పరుగు పందెం మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్లో బొమ్మేన లోకేశ్వర్ స్వర్ణం, రజతం, గడ్డం తన్మయ 50మీ, 300 మీ పరుగు పందెంలో కాంస్యం, చౌడారపు దేవాన్షి(స్టాండింగ్ బ్రాడ్ జంప్ లో కాంస్యం),పెద్దిరెడ్డి హర్షిత్ రెడ్డి (50 మీ పరుగులో కాంస్యం) పతకాలు కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థు లను జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, విజ్డం హై స్కూల్ ప్రిన్సిపాల్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ అభినందించి మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.1 కోటి 4 లక్షలు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం 75 రోజుల గాను హుండీ లెక్కింపు చేపట్టారు నగదు రూ.1 కోటి నాలుగు లక్షల 36 వేల 365, బంగారం 60 గ్రాములు, వెండి 03 గ్రాములు, విదేశీ కరెన్సీ నోట్లు 78గా భక్తులు సమర్పించుకున్నారు ఆలయ ఈవో యం. రామకృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య సునీల్ కుమార్, చంద్రశేఖర్, హరిహరనాథ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోన్ వేధింపులకు గుర్తై పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మాజీ ప్రియుని ఫోన్ వేధింపులు తట్టుకోలేక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాల్వ శ్రీరాంపూర్ మండలం ఎద్దులాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎదులాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి స్వప్న (35) కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉంది. ఈ విషయం ఇరువురి కుటుంబాల్లో తెలవడంతో రాజయ్యను ఇకపై స్వప్న కలవ వద్దని కుటుంబ సభ్యులు ఇద్దరికీ హెచ్చరించారు. కాగా పదే పదే స్వప్నకు రాజయ్య తరచు ఫోన్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడంతో ఈనెల 18న తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వప్న పురుగుల మందు సేవించింది. గమనించిన కుటుంబ సభ్యులు స్వప్నను చికిత్స కోసం ఆసుపత్రుల్లో చేర్పించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్సై వెంకటేష్ వివరించారు. మృతురాలు తల్లి జట్ పట్ పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ ఎంపీటీసీ వెయ్యి కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అయ్యప్ప భక్తుల సుదీర్ఘ మహా పాద యాత్ర జరుగుతుంది. భక్తులందరూ ఏకతాటిపైకి వచ్చి కేరళలోని శబరిమలై లో కొలువైన అయ్యప్ప స్వామి సన్నిధికి వెళ్లి మొక్కు తీర్చుకోవాలని నిర్ణయించు కున్నారు. ఫ్లైట్లలో, ట్రైన్లలో, బస్సులలో, కార్లలలో వెళ్లకుండా ఈసారి పాదయాత్ర ద్వారా వెళ్లాలని సాహస నిర్ణయం తీసుకున్నారు. మంథనిలో అక్టోబర్ 14వ తేదీన మండలం రత్నాపూర్ కు చెందిన మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ ఇప్పటికీ 1000 కిలోమీటర్ల మహా పాద యాత్ర పూర్తి చేశారు. ఈ పాదయాత102 మంది అయ్యప్ప స్వాములు, 48 రోజులు, 1530 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రత్యేక ప్రణాళికతో భక్తులు ముందుకు సాగుతున్నారు. ప్రతిరోజు 30-35 కిలోమీటర్ల దూరం అయ్యప్ప నామస్మరణ చేస్తూ మహా పాదయాత్ర కొనసాగుతుంది. వారంలో ఒక్కరోజు ఒక్క పూట విశ్రాంతి తీసుకుంటున్నారు. నవంబర్ 30న శబరి మలైలోనే అయ్యప్పను స్వాములు దర్శించుకుంటారు. కాగా శబరిమల మహా పాదయాత్ర తమిళనాడులోని మన్ మంగళ్ నుండి కరూర్కు బయలుదేరింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం గంగపుత్రులను అన్ని విధాల ఆదుకుంటుంది

**- కేకే మహేందర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**




ప్రకృతి పై ఆధార పడి జీవించే జాతులలో గంగపుత్రులు ఒకరని వారిని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చేపలు పట్టే వలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.స్థానిక గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రకృతిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలలో గంగపుత్రులది ఒకటని గుర్తు చేశారు.సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండితే వారి కుటుంబాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చెరువులు, కుంటలు ఆక్రమణకులోనై గంగపుత్రులకు, ముదిరా జులకు ఉపాధి కరువైందని అన్నారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం సంపంద వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రకాష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,బోప్ప దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం కొరకు ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త సైనికులుగా పని చేయాలి

## - మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత

**సూర్య బీర్పూర్**



బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,నేతృత్వంలో జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ గురువారం బిర్పూర్ మండలంలోని బీర్పూర్ గ్రామ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం తో పాటు కవిత సహకారంతో ఎలాంటి ఆపద ఉన్న ఎల్లవేళల అండగా ఉంటూ,బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చే ప్రయత్నం లో స్థానికంగా పార్టీ కోసం అవిశ్రాంతంగా శ్రమ చేస్తున్న నాయకులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి ఒక్క అభిమాని నిరంతరం పార్టీ శ్రేయస్సును కోరుతూ పార్టీని ముందు నడిపించాలని,పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే ప్రయత్నంలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు వాటి అమలు లబ్ధి పొందిన ప్రజల యొక్క సుఖ సంతోషాలు,వాటితో వచ్చిన మార్పులను గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్లాలని కమిటీ నాయకులకు నిర్దేశించడం జరిగింది.

**- బీర్పూర్ గ్రామకమిటీ**

గ్రామశాక అధ్యక్షుడు గడ్డమిది రామచంద్రం, ప్రధాన కార్యదర్శి శనిగారపు సుదర్శన్, ఉపాధ్యక్షులు చిగురు రాములు,ఏనుగంటి జితేందర్ గౌడ్,చీర్నేని రవి, ప్రచార కార్యదర్శి చేట్ పెల్లి సత్యనారాయణ, ముఖ్య సలహాదారుడు చల్ల లక్ష్మణ్, కార్యదర్శులు నేరెళ్ళ కృష్ణ మూర్తి, గోపి ప్రసాద్,సముద్రాల సతీష్,అల్లేపు సురేందర్, గడిపెల్లి నరేష్, అజ్మీర ప్రభాకర్స హాయ కార్యదర్శులు కలమడుగు రాకేష్, బట్టపెల్లి రాజేష్,బండారి విష్ణు,దావన్ పెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులు బోదాసు మహేందర్,కడ రమేష్,భైరవేణి శ్రీనివాస్,ఎదుల మల్లేష్,నారపాక భూమేష్,చెల్ల శ్రీనివాస్, ఆసునూరి నర్సయ్య,ఆరెల్లి తిరుపతి, కత్తిరపాక నారాయణ,గుండ విక్రమ్,కొత్తపెల్లి పెద్దులు, ఒల్లాల శేఖర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరెళ్ళ సుమన్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ,నాయకులు ఉయ్యాల కిషన్, సుదర్శన్,వెంకటేష్,రవీందర్,మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం రామాజీపేట్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా mlc సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, గ్రామ నాయకులు మోహన్ రెడ్డి,నారాయణ, రాజేశ్వర్ రావు,కిరణ్,సుధీర్,హరీష్ రావు,శేఖర్ రెడ్డి,కోల రాజు, రాములు, రవి,గంగారెడ్డి,మహేందర్ గౌడ్,మండ రమేష్,మహి పాల్ రెడ్డి,రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బలగం సత్తన్న సందడి

**సూర్య జగిత్యాల అర్బన్**



ప్రముఖ సినీ దర్శకుడు రాజ్ నరేంద్ర స్వీయ దర్శకత్వంలో పర్యావరణం కథాంశంగా జగిత్యాల శివార్లలో రూపొందుతున్న చిత్రం షూటింగ్‌కు బలగం సినిమా ఫేం సత్తన్న గురువారం విచ్చేశారు.ఈ చిత్రంలో ప్రధాన క్యారెక్టరుగా చేస్తున్నట్లు సత్తన్న తెలిపారు. షూటింగ్ వచ్చిన వారందరు సత్తన్న తో సెల్ఫీలతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు బలగం సత్తన్నను, దర్శకుడు రాజ్ నరేంద్ర, సమ్మెట గాంధీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నటులు భూసారపు శ్రీనివాస్ గౌడ్, ఫోటోగ్రాఫర్ హరీష్ పటేల్, రచయిత అల్లే మధు, నిర్మాతలు మల్లి ఖార్జున్, విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రం తరలింపుపై సహకరించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి**

**సూర్య - కథలాపూర్**

శాశ్వత ఆధార్ కేంద్రంను సిరికొండ గ్రామ పంచాయితీ కార్యాలయంలోకి తరలింపుపై గురువారం మాజీ ఎంపిపి నాంపల్లి లింబాద్రి ఎంపిపి కార్యాలయం ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆదార్ కేంద్రం యజమాని గత కొన్ని సంవత్సరాలుగా తన ఇంట్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ కేంద్రంను నడుపుతున్నాడని, వారం రోజుల క్రితం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన రోజు రాత్రే ఆధార్ కేంద్రంకు సంబంధించిన పరికరాలు, ఫర్నిచర్ ను గ్రామ పంచాయితీ కార్యాలయంలోకి తరలించడంలో మతలబు ఎంటాని, ఆదార్ కేంద్రం యజమాని, అధికారులు కుమ్మక్కై గ్రామ పంచాయితీ కార్యాలయం లో కి తరలించారని పేర్కొన్నారు.ఈ విషయమై రెండు రోజుల క్రితం ఎంపిడిఓ శంకర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, పైగా నా అనుమతి లేనిది ఇక్కడ ఎందుకు నిరసన చేస్తున్నావని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్ కేంద్రం నడపడంలో యజమాని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును ఆయనకు సహకరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతియుతంగా నిరసన చేస్తున్నా లింబాద్రి కి మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ సర్పంచ్ గుండారపు గంగాధర్, మాజీ మండల కో-అప్షన్ సభ్యుడు రఫీ, పలు రాజకీయ పార్టీల నాయకులు, సిరికొండ గ్రామస్తులు సంఘీభావం తెలిపారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్ అడ్లూరి పరామర్శ

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల మన తెలంగాణ విలేకరి జక్కాపురం లక్ష్మణా స్వామి తల్లి జక్కాపురం సత్తెమ్మ అనారోగ్యం తో ఇటీవల మృతి చెందగా గురువారం ముత్తునూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అలాగే గ్రామంలోని లిఫ్ట్ వద్ద ఉన్న ప్రమాదకర మలుపును అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు.ఇక్కడ ప్రమాదాల జరుగ కుండా చెట్ల కొమ్మలు తొలగించడం తోపాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అనుమాల మంజుల, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి,గుండాటి సందీప్ రెడ్డి, ముస్కు నిశాంత్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల భావి సమీపంలో గురువారం ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ జంగ తిరుపతి ముదిరాజ్, నీలం పెద్దులు, జంగ రాజేష్, గండి గంగరాజం, నాంచారి రాజు, చొప్పరి ఆశాలు, సబ్బని మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణం తో పాటు చింతలూరు, మహితాపూర్ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.రాయికల్ పట్టణానికి చెందిన శంషేర్ తల్లి నజీరా బీ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే మహిత పూర్ గ్రామానికి చెందిన ఆర్ ఎం పి గంగాధర్ తల్లి దాసరి గంగు అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.చింతలురు గ్రామానికి చెందిన ముద్దం శ్రీనివాస్ కొడుకు ముద్దం శ్రీకర్ ప్రమాద వశాత్తూ ఆంధ్ర ప్రదేశ్ లోని గూడూరు రైల్వే స్టేషన్ లో రైలు ఎక్కుతూ రైలు కింద పడి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మండల నాయకులు కోల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు అనుపురం శ్రీనివాస్,పాలకుర్తి రవి,ముద్దం గంగారం, ముజం చిన్న రెడ్డి,నర్సయ్య,అచ్యుతరావు,పడిగెల రవీందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహేందర్ బాబు, ,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజీ రెడ్డి,గంప ఆనందం, హనుమండ్ల శ్రీధర్,మల్లయ్య,లక్ష్మణ్, గణేష్ ఉన్నారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లిలో గంజాయి సాగు చేస్తున్న పోతుగంటి తిరుపతిని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తంలించినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. ఇతని పొలంలో నుండి 17.39 కిలోల పచ్చి గంజాయి, 300 గ్రాముల ఎండు గంజాయి స్వాదీనం చేసుకున్నారు. దీని విలువ 97,500 ఉంటుందని ఎస్ఐ వివరించారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవడం హర్షనీయం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ లోని అన్ని వర్గాల కార్మికులను ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడానికి తామంతా హర్షిస్తున్నట్లు కాటన్ వస్త్ర ఉత్పత్తిదారుల సమైక్య ప్రకటించింది.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కాటన్ వస్త్ర పరి శ్రమ ఉత్పత్తిదారులు ఆడెపు రవీందర్,గౌడ రాజు, గౌడ వాసు మాట్లాడుతూ వేములవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునే దిశగా ప్రకటన చేయడం హర్షనీయమని అన్నారు. పాలిస్టర్,కాటన్ అను సంధానంగా ప్రతి మహిళకు రెండు చీరలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటన చేయడం హర్షిని యమన్నారు.పాలి కాటన్ ద్వారా చీరలు నాణ్య తతో ఉత్పత్తి అవుతాయని తెలిపారు. దీంతో పాటు ఇక్కడి మహిళలకు నిరం తరాయంగా ఉపాధి కలగా లంటే చీరలతో పాటు పెట్టి కోట్స్, లంగాలు ఉత్పత్తి చేయించి పంపిణీ చేయాలని వారు కోరారు.దీని ద్వారా సిరిసిల్ల లోని అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కొరకు దొరుకుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సురేష్,యెల్లే దేవదాస్, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు విద్యార్థుల ఎంపిక

**సూర్య గంభీరావుపేట**



మండల స్థాయిచెక్ ముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గురువారం మండల కేంద్రం లోని కేజీ టు పీజీ విద్యాలయంలోని బాలుర హైస్కూల్లో నిర్వహించారు. మెరిట్ సాధించిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. మండల స్థాయి ప్రతిభ చూపిన ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముచ్చర్ల విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలలనుండి ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గంభీరావుపేట విద్యార్థులు, రెసిడెన్షియల్ పాఠశాల నుండి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి సంటి గంగారాం ప్రశంసా పత్రం తో పాటు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగారావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో సైన్ ఉపయోగం చాలా విలువైనదని సైన్సు ద్వారానే ఆధునిక యుగంలో ప్రజలందరూ ముందుకు వెళ్తున్నారని సమాచార సాంకేతిక రంగంలో సైన్స్ యొక్క పాత్ర ఎనిలేనిదని విద్యార్థులందరూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్,పద్మ సైన్స్ స్టాలిన్ టెస్ట్ బాధ్యులు జి లక్ష్మీనారాయణ ఎస్ షిలా కుమార్ పలు పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి లో శ్రీకాంత్ డెంటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖనికి చెందిన శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ వారిచే ఉచిత డెంటల్ వైద్య శిబిరాన్ని డా.రేణుక, డా.సిరి చందన, డా. శివ కృష్ణ లచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం ద్వారా సుమారు 950 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించు కున్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విధ్యార్థులకు నోటి ఆరోగ్యం, సంపూర్ణ ఆరోగ్యం కు రక్ష అని తెలిపారు. దంత సమస్యలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపి, ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఆరు నెలల కొకసారి దంత వైద్యుని కలవాలని సూచించారు. దంత సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా టూత్ పేస్ట్ మరియు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

